వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 02, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






తీవ్ర ఉద్రిక్తతల నడుమ తండాకు

# మృతదేహాలు తరలింపు

భర్త ఇంటి ముందు శవాలు పూడ్చేందుకు యత్నం

బోడమాణిక్యతండాకు తరలివచ్చిన మృతురాలి బంధువులు

మొహరించిన పోలీసులు.. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు

చెన్నారావుపేట, ప్రభాతవార్త : తల్లి ఇద్దరి కుమారుల మృతదేహాలు తరలింపు అడుగడుగున తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంఘటన మండలంలోని బోడమాణిక్యం తండా గ్రామంలో బుధవారం రాత్రి నెలకొంది. ఇదే తండాకు చెందిన స్రవంతి తన ఇద్దరు కుమారులతో కలిసి హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఇందుకు కారణం భర్త ప్రవీణ్ అంటూ మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. ఈ ఘటన స్థానికంగా సంచలనాన్ని రేకెత్తించింది.

16లో



గ్రామాల్లో ఏకకాలంలో

# గ్రామ సభలు

- ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు నిర్వహణ
- ముందుగా రాష్ట్ర గీతాలాపన, సీఎం వీడియో సందేశం
- పనులకు సంబంధించి తీర్మానాలు
- గ్రామ సభలకు ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామసభల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చారు. ఏ విధంగా గ్రామసభలు నిర్వహించాలో షెడ్యూల్ ప్రకటించారు. అన్ని గ్రామాల్లో ఏకకాలంలో నిర్ణయించిన సమయానికి గ్రామసభలను ప్రారంభించాల్సి ఉంటుంది.

2లో




వయోవృద్ధులకు తోడుగా

# ప్రణామ్ డే కేర్ సెంటర్...

## మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ములుగు జిల్లా కేంద్రంలో వయోవృద్ధులకు ఆత్మీయ వాతావరణంలో సేవలు అందించేందుకు ప్రణామ్ డే కేర్ సెంటర్లు ఆసరాగా నిలుస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలిసి ప్రారంభించారు.



2లో



హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : ఐదుగురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించిన వరంగల్ కోర్టు తీర్పుకు ప్రశంసలు వెలువెత్తాయి. కోర్టు తీర్పుతో గంజాయి స్మగ్లర్‌లలో వణుకు పుట్టినట్టు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి, ఆత్మకూర్ గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి బుధవారం తీర్పు చెప్పారు.

2లో

లక్ష రూపాయల జరిమానా..

కోర్టు తీర్పుకు ప్రశంసలు...

కోర్టు తీర్పుతో గంజాయి స్మగ్లర్‌లలో వణుకు

# ఐదుగురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష

భూపాలపల్లిలో ఫారెస్ట్, మున్సిపల్ అధికారుల మధ్య

# వాల్ వివాదం..!

ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాల్ పనుల అడ్డగింత..

వాహనాల సీజ్...

అధికారుల మధ్య పరస్పర వాగ్వాదం..

రంగంలోకి మున్సిపల్ కమిషనర్...



2లో

భూపాలపల్లి టౌన్, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ టీ2 క్వార్టర్స్ సరిహద్దులో ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం అటవీ మరియు మున్సిపల్ అధికారుల మధ్య తీవ్ర వివాదానికి దారి తీసింది. బుధవారం పనులు జరుగుతున్న క్రమంలో అటవీ శాఖ అధికారులు పనులను అడ్డుకోవడంతో ఇరు శాఖల అధికారుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

## గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు

ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు నిర్వహణ

ముందుగా రాష్ట్ర గీతాలాపన, సీఎం వీడియో సందేశం

పనులకు సంబంధించి తీర్మానాలు

గ్రామ సభలకు ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామసభల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చారు. ఏ విధంగా గ్రామసభలు నిర్వహించాలో షెడ్యూల్ ప్రకటించారు. అన్ని గ్రామాల్లో ఏకకాలంలో నిర్ణయించిన సమయానికి గ్రామసభలను ప్రారంభించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది. అందులో భాగంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, లబ్ధిదారుల గుర్తింపు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభల్లో చర్చించనున్నారు. తీర్మానాలు కూడా చేస్తారు. ఆయా గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. సర్పంచుల అధ్యక్షతన ఈ సభలు జరగనున్నాయి. ముందుగా ఐదు నిమిషాలు రాష్ట్ర గీతాలాపన చేయాలి. ఆ తర్వాత ముఖ్యమంత్రి వీడియో సందేశం వినిపించాలి. వివిధ ప్రభుత్వ శాఖల విజయాలు, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల పేర్లు చదవాలి. లబ్ధిదారుల అభిప్రాయాలను కూడా సేకరించాలి. ప్రజా ప్రతినిధులు సందేశం ఇవ్వాలి. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, పింఛన్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి పథకం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ గృహాల పథకం, వడ్డీ లేని రుణాలు, డైట్ చార్జీలు తదితర పథకాల అమలు వాటి పురోగతి గ్రామ సభల్లో ప్రజలకు తెలియజేయాలి. పథకాల ప్రగతిని తెలియజేస్తూ బ్యానర్లను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా పాఠశాలల్లో సదుపాయాలు, వ్యవసాయం, సౌర విద్యుత్తు, ఆరోగ్యం, రహదారి భద్రత, మహిళా శిశు సంక్షేమం, పోషకాహారం, యువత, క్రీడలు, పర్యావరణం పరిరక్షణపై చర్చించి అవసరమైన తీర్మానాలను చేయాలి. ఈ గ్రామ సభల్లో సర్పంచ్ లతోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటారు. ప్రతి గ్రామ సభలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారు. గ్రామసభల నిర్వహణపై మార్చి 31న జిల్లాల కలెక్టర్లతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూచనలు చేశారు. జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా పథకము అమలు చేస్తున్న విషయాన్ని గ్రామ సభల్లో గుర్తుచేయాలని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కింద వారంలో మూడు రోజుల పాటు గ్లాస్ పాలు, మూడు రోజులు రాగి జావా ఇవ్వనున్నట్లు తెలపాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే విషయాన్ని గ్రామ సభల్లో గుర్తుచేయాలని వారు ఆదేశించారు. గ్రామాలకు ఎన్ని నిధులు విడుదల అయ్యాయి అనే విషయాన్ని కూడా గ్రామ సభల్లో తెలియజేయాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణము, ఎంతమందికి ప్రయోజనం కలిగింది, గృహాల నిర్మాణం ఏ స్థాయిలో ఉన్నాయి తదితర అంశాలను సైతం గ్రామ సభల్లో చర్చిస్తారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం అన్ టైడ్ గ్రాంట్ల కింద కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. 202526 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత కింద నిధులు విడుదల చేస్తున్నట్లు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రానికి రూ. 247.94 కోట్లు విడుదల చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నూతన పాలకవర్గాలు నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

### అంత్య పుష్కరాల నిర్వహణ

## పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం...

మే 21 నుంచి సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం..

అధికారులతో కలెక్టర్ సమీక్ష..

పుష్కర ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు..

అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** : మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేస్వరంలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధం, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు కేటాయించిన పనులను సమన్వయంతో నిర్వహించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు కూడా సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, విద్యుత్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



### వయోవృద్ధులకు తోడుగా

## ప్రణామ్ డే కేర్ సెంటర్...

మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** ములుగు జిల్లా కేంద్రంలో వయోవృద్ధులకు ఆత్మీయ వాతావరణంలో సేవలు అందించేందుకు ప్రణామ్ డే కేర్ సెంటర్లు ఆసరాగా నిలుస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలిసి ప్రారంభించారు. వయోవృద్ధుల సంక్షేమం కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. మంత్రి సీతక్క. మంత్రి మాట్లాడుతూ.. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వయోవృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. మానసిక ఉల్లాసం కోసం ఆటలు, కార్యక్రమాలు నిర్వహిస్తూ రాగి జావా, టీ వంటి ఆహారాన్ని అందిస్తామని చెప్పారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జీతంలో 10 నుంచి 15 వరకు కోత విధించే నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు. వయోవృద్ధుల సంరక్షణ పిల్లల బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం తగదు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం చూపకూడదని సూచించారు. డే కేర్ సెంటర్లలో ఆరోగ్య జాగ్రత్తలు, యోగ, ధ్యానం, మానసిక ఉల్లాస కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వయోవృద్ధులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, బీడబ్ల్యూవో ప్రేమలత, కౌన్సిలర్లు, రెడ్‌క్రాస్ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.





## ఐదుగురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష

లక్ష రూపాయల జరిమానా.. కోర్టు తీర్పుకు ప్రశంసలు...

కోర్టు తీర్పుతో గంజాయి స్మగ్లర్ లలో వణుకు...

**హన్మకొండ బ్యూరో. ఏప్రిల్ 1. ప్రభాత వార్త** : ఐదుగురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించిన వరంగల్ కోర్టు తీర్పుకు ప్రశంసలు వెలువెత్తాయి. కోర్టు తీర్పుతో గంజాయి స్మగ్లర్ లలో వణుకు పుట్టినట్టు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి, ఆత్మకూర్ గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు శాయంపేట, ఆత్మకూర్ మండలాలకు చెందిన పావురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్, పరుపల్లి కార్తీక్, అనంతుల సాంబయ్య కొక్కరకొండ చంద్రయ్యలు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన నిందితులందరు. ఓ ముఠాగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతంలో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఎక్కువ మొత్తంలో మహారాష్ట్రలో విక్రయించేందుకు, రహస్యంగా కార్లో స్మగ్లింగ్ పాల్పడుతున్న ఐదు నిందితులను ఆత్మకూరు పోలీసులు చౌలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అరెస్ట్ చేసి వీరి నుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాజలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం రుజువు కావడంతో న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదించగా, ప్రస్తుతం ఇన్స్ స్పెక్టర్ ఆర్. సంతోష్, కోర్టు లైజన్ మహిళా ఆఫీసర్ కె. పరమేశ్వరి, కానిస్టేబుల్ ఆర్. ఉమేష్ పలువురు సాక్షులను కోర్టులో హాజరుపర్చారు.

## భూపాలపల్లిలో ఫారెస్ట్, మున్సిపల్ అధికారుల మధ్య వాల్ వివాదం..!

ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాల్ పనుల అడ్డగింత..

వాహనాల సీజ్... అధికారుల మధ్య పరస్పర వాగ్వాదం..

రంగంలోకి మున్సిపల్ కమిషనర్...

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ టీ2 క్వార్టర్స్ సరిహద్దులో ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం అటవీ మరియు మున్సిపల్ అధికారుల మధ్య తీవ్ర వివాదానికి దారితీసింది. బుధవారం పనులు జరుగుతున్న క్రమంలో అటవీ శాఖ అధికారులు పనులను అడ్డుకోవడంతో ఇరు శాఖల అధికారుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వన్యప్రాణుల నుండి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మున్సిపల్ ఎన్నికలకు ముందే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పనులకు శంకుస్థాపన చేశారు. రెవెన్యూ, మున్సిపల్, ఫారెస్ట్ మరియు సింగరేణి అధికారుల సమన్వయంతో హద్దులు నిర్ణయించిన తర్వాతే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. అయితే, బుధవారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సిబ్బందితో కలిసి పనుల వద్దకు చేరుకుని, అటవీ భూమి సరిహద్దులు దాటి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ పనులను నిలిపివేశారు. అక్కడ ఉన్న ట్రాక్టర్, కాంక్రీట్ మిల్లర్ వాహనాలను అటవీ శాఖ కార్యాలయానికి తరలించేందుకు ప్రయత్నించారు. వాహనాలను తరలిస్తుండగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు శాఖల అధికారుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆయన జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత స్థాయి అటవీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, గొడవ సద్దుమణిగేలా చేశారు. అనంతరం సీజ్ చేసిన వాహనాలను మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. తమ సరిహద్దు దాటి పనులు చేస్తున్నందు వల్లే అడ్డుకున్నా మని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని వారు వివరించారు. ఈ వివాదం కారణంగా రక్షణ గోడ పనులు తాత్కాలికంగా నిలిచిపోవడంతో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.



## వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడ, ఏప్రిల్ 1, ప్రభాత వార్త*

ఏజెన్సీ గిరిజన గూడాలలో ఆదివాసీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు వడ్డీల మీద వడ్డీలు వేస్తూ నిలువున దోచుకుంటున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతం



లోకి విచ్చలవిడిగా వలసలు వచ్చి గిరిజనేతరులు ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తూ ఆదివాసులను మోసం చేస్తున్నారన్నారు. గంగారం మండలం దుబ్బగూడెం కు చెందిన ఆదివాసీ రైతులను అక్కడి ప్రైవేట్ వ్యాపారి వడ్డీ వ్యాపారం చేస్తూ ఎరువులు అమ్ముతు ఆదివాసీల నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. 1960లో రూపొందించిన ఏజెన్సీ వడ్డీ వ్యాపార నిషేధ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియా పైన అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల దోపిడీ దారులు చెలరేగిపోతున్నారని, దీనిపై స్థానిక మంత్రి, జిల్లా కలెక్టర్, ఐ టీ డీ ఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఆదివాసులు సహనం కోల్పోతే తిరుగుబాటు తప్పదని అన్నారు. కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండల అధ్యక్షులు పూనేం సందీప్, పెనక వెంకన్న, నాయకులు ఇర్ప రవి, పెనక సాగర్ పాల్గొన్నారు.

## ఆదివాసి చట్టాలు అమలు చేయాలి

*కొత్తగూడ, ఏప్రిల్ 1, ప్రభాత వార్త*

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి ఆధ్వర్యంలో ఎంపీడీవో కు మెమోరడం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి జిల్లా



అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధ బోయిన భాస్కర్, పెండకట్ల లక్ష్మీ ంనర్సు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఐదవ షెడ్యూల్ ప్రాంత నిబంధనలు అనుసరించకుండా గిరిజనేతరులకు అవకాశం కల్పించారన్నారు. బలమైన గిరిజన చట్టాలు ఉన్నప్పటికీ రెండవ విడత ఇందిరమ్మ గృహాల మంజూరులో కూడా దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఆదివాసులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అనేక సంవత్సరాలుగా ఆదివాసి చట్టాలు తుంగలో తొక్కుతూ పాలక ప్రభుత్వాలు భవిష్యత్తులో ఆదివాసుల మనుగడకు ముప్పువచ్చే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జనగణన సర్వే జరుగుతున్నందున 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరుల పేర్లను సర్వేలో నమోదు చేయకూడదని డిమాండ్ చేశారు.

## నిరుపేదలకు సాయం చేయడంలోనే ఆత్మ సంతృప్తి

### యువకుల మానవత్వాన్ని అభినందించిన ఎస్సై కరుణాకర్

*ఇనుగుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

కష్టాలల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు సాయం చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్ అన్నారు. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పడాల అశోక్ అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశాడు. తండ్రి మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ చిన్నారుల పరిస్థితిని చూసి చలించిపోయిన జర్నలిస్టు ఎలమాద్రి ప్రభాకర్.. "విధి ఆడిన వింత నాటకం.. అనాథలైన అభం శుభం



తెలియని పసి మొగ్గలు" అంటూ ఖిమా ఊరు ఇనుగుర్తిఖి వాట్సాప్ గ్రూపులో ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు. జర్నలిస్ట్ పోస్ట్‌తో ఇనుగుర్తి యువకులు, మిత్రులు, శ్రేయోభిలాషుల హృదయాలు చలించాయి. వాట్సాప్ గ్రూప్ వేదికగా మానవత్వం పరిమళించింది. ఎవరికి తోచినకాడికి వారు ఫోన్ పే ద్వారా విరాళాలు పంపారు. అలా రూ.25 వేల నగదు, 3 క్వింటాళ్ల బియ్యం సమకూరింది. దాతలు ఇచ్చిన నగదును మృతుడి ఇద్దరు కుమారులు ఇలయ రాజ్, యశ్వంత్ రాజ్‌ల పేరిట పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బుధవారం నాడు స్థానిక ఎస్సై కరుణాకర్ చేతుల మీదుగా ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ పత్రాలను, బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సోషల్ మీడియాను కేవలం కాలక్షేపానికే కాకుండా ఒక మంచి పని కోసం ఉపయోగించిన ఖిమా ఊరు ఇనుగుర్తిఖి వాట్సాప్ గ్రూప్ సభ్యులను, ఈ ఆలోచన చేసిన జర్నలిస్ట్ ప్రభాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇతర వాట్సాప్ గ్రూపులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు సహాయం చేయడంలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ఎస్సై 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దిశ సభ్యులు గుజ్జునూరి బాబురావు, పప్పుల వెంకన్న (108), ఇసంపల్లి జానీ, మంకాళి సలీం, తమ్మడపల్లి యాకన్న తదితర యువకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అంత్యోదయ కార్డులను పునరుద్ధరించాలి

### అదనపు కలెక్టర్‌కు 'దిశ' కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు వినతి

*ఇనుగుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

జిల్లాలోని అత్యంత నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే రద్దైన అంత్యోదయ అన్నయోజన కార్డులను పునరుద్ధరించాలని జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్‌ను అనిల్ కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ..మూడేళ్ల క్రితం పౌరసరఫరాల శాఖ జారీ చేసిన అంత్యోదయ కార్డులను మధ్యలోనే రద్దు చేయడం వల్ల దళిత, గిరిజన, అల్పాదాయ వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. సొంత ఇల్లు లేక, ఉపాధి కరువై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ కార్డులు కొండంత అండగా ఉండేవని, వాటిని తొలగించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. భర్తను కోల్పోయి, పిల్లలను సాకలేక దినసరి కూలీలుగా బతుకుతున్న ఎందరో మహిళలకు కొత్తగా అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు, పాత కార్డులను పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల పక్షాన పోరాటం ఆపేది లేదని, అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల వెంకన్న (108), పెరమాండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## చిన్న నాగారంలో విజయవంతంగా అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న డీఎస్పీ తిరుపతిరావు, సీఐ సత్యనారాయ

*ఇనుగుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇనుగుర్తి మండల పరిధిలోని చిన్న నాగారం గ్రామ పంచాయితీలో స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఖిఅరైవ్ అలైవ్ఖి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, కేసముద్రం సీఐ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు, యువతకు రోడ్డు భద్రతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతిరావు, సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం నడిపే వారే కాకుండా, వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ వాడటం ద్వారా ప్రమాదాల్లో ప్రాణాపాయాన్ని నివారించవచ్చని స్పష్టం చేశారు. "ఇంటి నుండి బయలుదేరిన వారు తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే (అరైవ్ అలైవ్) మా ప్రధాన ఉద్దేశం" అని వారు పేర్కొన్నారు. అతివేగం, మైనర్ల డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, కాంగ్రేస్ జిల్లా నాయకులు బైరు అశోక్, వార్డు సభ్యులు గుండాల మంగమ్మ ధర్మయ్య, బైరు వినయ్ గౌడ్, నిడిగంటి చంద్రమోలి, సరిత రాజు, చెడుపాక సురేష్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రం సందర్శించిన సర్పంచ్

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామిలు బుధవారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి పిల్లలకు అందవలసిన పౌష్టిక ఆహారం, ఆహార సంబంధిత వస్తువులు ఎటువంటి దుర్వినియోగం కాకుండా టైం ప్రకారం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా వండి సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. సందర్శనలో వీరి వెంట వార్డు సభ్యులు చీరబోయిన కుమార్, నక్క సతీష్, వాంకుడోత్ శ్రీనివాస్, సూపర్వైజర్ కళావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.




**KAKATIYA UNIVERSITY - WARANGAL**
**TG Ed.CET - 2026**
**NOTIFICATION**
(Conducted on behalf of TGCHE, Hyd.)

Telangana Education Common Entrance Test (TG Ed.CET-2026) through Computer Based Test (CBT) for the year 2026 will be conducted by **Kakatiya University, Warangal** in accordance with G.Os issued time-to-time by Govt. of Telangana for admission into B.Ed (Two years) regular course in the Colleges of Education in Telangana State for the academic year 2026-2027. Eligible candidates should submit their application **ONLINE** mode only from 23/02/2026. Application registration fee of Rs. 750/- (Rs.550/- for SC/ST/PH) should be paid at TG Online Centres in Telangana or through Payment Gateway. The detailed information regarding the eligibility, syllabus, model paper, related instructions and procedure for online submission of applications are available on the website https://edcet.tgche.ac.in

| Last date for submission of online applications | Without Late Fee | 18th April 2026 | Date & Time of Test |
|---|---|---|---|
| | With late fee of Rs. 250/- | 22nd April 2026 | 12th May 2026 (Tuesday) First Session: 10.00 AM-12.00 N & Second Session: 2.00 PM-4.00 PM |

Sd/- Convener, TG Ed.CET-2026




# పల్లె దావఖానా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి...!

**ప్రజాపాలన లక్ష్యమే పరమావధి**

**పలిమెల పిహెచ్ సి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**నాణ్యతలో రాజీ పడవద్దు**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

పలిమెల, ఏప్రిల్ 1, ప్రభాత వార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె పలిమెల మండల కేంద్రంలో పర్యటించి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 'పల్లె దావఖానా' భవనాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా వైద్యాధికారి చల్ల మధుసూదన్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. పల్లె దావఖానాలో పూర్తయిన నిర్మాణ పనులు, అందుబాటులో ఉన్న గదులు, రోగులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలను ఆమె నిశితంగా పరిశీలించారు. భవనానికి సంబంధించి ఏవైనా చిన్న చిన్న పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



**ప్రజాపాలన లక్ష్యమే పరమావధి.....**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ 99 రోజుల లోపు పల్లె దావఖానాను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలకు అత్యవసర వైద్య సేవలు త్వరితగతిన అందేలా ఈ కేంద్రం దోహదపడాలి."వైద్యశాల ప్రాంగణం శుభ్రంగా ఉండాలని, మౌలిక సదుపాయాల విషయంలో రాజీ పడొద్దని ఆమె అధికారులను హెచ్చరించారు. పలిమెల పి.హెచ్.సి. నిర్మాణ పనులను వేగవంతం చేయాలి...పలిమెల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే జూన్ 2 నాటికి ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను కఠినంగా ఆదేశించారు. నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకూడ దని, గడువులోపు పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

**నాణ్యతలో రాజీ పడొద్దు......**

భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని ఆమె సూచించారు. గోడల నిర్మాణం, స్లాబ్, విద్యుత్ మరియు నీటి సదుపాయాల విషయంలో ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా సౌకర్యాలు ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతి రాజ్ డి.ఇ. సాయిలు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్, అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రఘురాం, ఏపీఎం రాజలింగు, మండలం స్థాయి అధికారులు, మండల పరిషత్ జూనియర్ సహాయకులు సురేందర్ పంచాయతి కార్యదర్శి శ్రీధర్ పాలుగోన్నారు.

## పశుసంపద ఆరోగ్యమే రైతుకు శ్రీరామరక్ష

**గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం ప్రారంభం**

మహదేవ్‌పూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మహదేవ్‌పూర్ సర్పంచ్ హసీనా భాను పిలుపునిచ్చారు. బుధవారం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మహదేవ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ఆమె అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...పశువులు రైతులకు ప్రాణనేస్తాలని, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి అవే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. మానవాళికి, జంతుజాలానికి మధ్య ఉన్న విడదీయలేని సంబంధాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలంటే పశుపోషణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పాడి పశువుల పెంపకంతో పాటు పెరటి కోళ్ల పెంపకం ద్వారా మెరుగైన జీవనోపాధిని పొందవచ్చని ఆమె వివరించారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ.. చికిత్స కన్నా నివారణే మేలు అనే సూత్రాన్ని పాటిస్తూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. గాలికుంటు వంటి ప్రమాదకరమైన వైరస్ వ్యాధుల నుండి పశువులను రక్షించుకోవడానికి టీకాలు వేయించడం ఒక్కటే సమర్థవంతమైన మార్గమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పశువుల మరణాలను అరికట్టి, రైతులకు కలిగే భారీ ఆర్థిక నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది నాగభూషణం, ఆదిల్, లావణ్యలతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు.

## మహదేవపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా దుస్తుల పంపిణీ

**చిన్నారికి అక్షరాభ్యాసం**

మహదేవపూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎనిమిదవ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పిల్లలకు నూతన దుస్తులను పంపిణీ చేయడంతో పాటు, ఒక చిన్నారికి ఘనంగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మరియు కమిటీ చైర్‌పర్సన్ హసీనా భాను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను అందజేశారు. విద్యాబుద్ధులు నేర్పే తొలి మెట్టుగా ఒక చిన్నారికి అక్షరాభ్యాసం నిర్వహించి విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కమిటీ సమావేశంలో గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, చిన్నారుల ఎదుగుదలపై చర్చించారు. కేంద్రంలో అందుతున్న సేవలపై సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు హసీనా భాను (చైర్‌పర్సన్/సర్పంచ్), చిలుముల రుద్ర (ఆశా కార్యకర్త), కొయ్యల సరిత (గర్భిణీ సభ్యురాలు), రామటెంకి రాజేశ్వరి (బాలింత ప్రతినిధి), తిరుపతి రెడ్డి (పాఠశాల ఉపాధ్యాయులు), బందెల శ్వేత (36 ఏళ్ల పిల్లల తల్లి), తలారి వైష్ణవి (కిశోర బాలికల ప్రతినిధి), వివో ప్రతినిధులు మరియు కన్వీనర్/అంగన్‌వాడీ టీచర్ పెన్నింటి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచులకు శాలువాలతో గౌరవం

**మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల సన్మాన కార్యక్రమం..**

మహదేవపూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్న నూతన సర్పంచులను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని కోరారు. సన్మానం పొందిన సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల నూతన సర్పంచులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళపై అత్యాచారయత్నం కేసులో నిందితునికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**రూ. 1000 జరిమానా విధించిన భూపాలపల్లి కోర్టు**

**సత్వర దర్యాప్తు చేసిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

కాటారం/మహముత్తారం, ప్రభాతవార్త

మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయస్థానం బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. శిక్షతో పాటు నిందితునికి రూ.1000/ జరిమానాను కూడా గౌరవ న్యాయమూర్తి ఎ. నాగరాజు ఖరారు చేశారు. సెప్టెంబర్ 26, 2020న మహముత్తారం మండలానికి చెందిన బాధితురాలు కాటారంలోని శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్‌లో శిక్షణ ముగించుకుని తన గ్రామానికి వెళ్లేందుకు సాయంత్రం వేళ కాటారం ఆటో స్టాండ్ వద్ద ఒక టాటా మేజిక్ ఆటో ఎక్కింది. ఆటో డ్రైవర్ గుగులోతు వినోద్ అలియాస్ వినయ్ కుమార్ (24), నివాసం దూదేకులపల్లి, ఆమెను గమ్యస్థానానికి చేర్చకుండా దారి మళ్లించాడు. కాటారం శివారులోని కొత్తపెల్లి అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ, చంపేస్తానని బెదిరించి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. అనంతరం మరుసటి రోజు (సెప్టెంబర్ 27) ఉదయం ఆమెను కాటారం సెంటర్‌లో వదిలిపెట్టి పరారయ్యాడు. బాధితురాలు అదే రోజు కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై ఎస్. సాంబమూర్తి కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా ఏఎస్ఐ జి. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ ఎం. సంపత్ రెడ్డి సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి. రఫీ బాధితురాలి తరపున బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. పోలీసులకు అభినందనలు:నేరం జరిగిన నాటి నుండి పకడ్బందీగా దర్యాప్తు చేసి, నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, కోర్టు కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళల రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నేరగాళ్లకు శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధే ప్రజా పాలనలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ అబ్బురబోయిన లలిత సురేష్ అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి సిసి రోడ్డు పనులను తిరుపతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పన



పక్కా రోడ్ల ఏర్పాటే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇందుకు నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్వార్థ సమర్థ పాలనే అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ , మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్ పార్టీ మండల కార్యదర్శి జిల్లా మునీందర్ మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి గుండ్లపాడు సర్పంచ్ కదురూరి అనిత శ్రీనివాస్. నరేష్. ఉప సర్పంచ్ వెంకన్న.కొండాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా వెంకటనారాయణ. కార్యదర్శి పృథ్వీరాజ్ నాయకులు దేగల కృష్ణ వేముల సంపత్ రెడ్డి బొట్ల మొగిలి రమణ సదయ్య రాజు కల్తి సాంబయ్య కొమురెడ్డి శ్రావణ్ లలిత ఈసం విజయ స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడిని కొట్టిన మాజీ ప్రజాప్రతినిధి అరెస్టు

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



పట్టణంలోని వరంగల్ రోడ్డులో గల వేదా స్కానింగ్ సెంటర్ వైద్యుడిని కొట్టిన కేసులో నిందితుడైన మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్‌ను అరెస్టు చేసినట్లు స్థానిక సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఫిబ్రవరి 19న డా.ములుగు సతీష్ రిఫర్ చేసిన స్కానింగ్ రిపోర్టు తప్పుగా ఇచ్చారని బాధితురాలి కుటుంబ సభ్యులతో పాటు మోడెం విద్యాసాగర్ మార్చి 22న స్కానింగ్ సెంటర్‌కు వచ్చి డాక్టర్‌పై దాడి చేసి కొట్టాడు. ఇట్టి విషయమై బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వైద్యులు దాడులు చేయకూడదని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సీఐతో పాటు స్థానిక ఎస్ఐ రవికుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం

నల్లబెల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



శాసనమండలిలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం పై గళం విప్పిన ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అలనాటి ఉద్యమకారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన ప్రతి ఉద్యమ కారున్ని గుర్తించి 250 గజాల ఇంటి స్థలం కేటాయించడంతోపాటు 25 వేల రూపాయల పెన్షన్ ప్రతినెల కల్పిస్తామని హామీ ఇచ్చి వీటితోపాటు ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపడతామని చెప్పి నేడు విస్మరించడంతో ఉద్యమకారుల్లో మళ్లీ నిరాశ మొదలైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశంలో అధికార పక్షంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ విజయశాంతి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తన గలాన్ని ప్రభుత్వానికి వినిపించడం హర్షనీయమని వారు కొనియాడారు. ఎన్నికలకు ముందు మనము ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోయినట్లయితే ప్రభుత్వానికి మనుగడ ఉండదు అని కరాకండిగా శాసనసభలో మాట్లాడిన తెలంగాణ వీర వనిత విజయశాంతి అని వారు పేర్కొన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో నాటి ఉద్యమకారులు. మామిండ్ల పెద్ద ఐలయ్య బోట్ల నరేష్. ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికిరత్నం. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేల్లి ప్రకాష్. బొమ్మ కంటి అనిల్ బొట్ల దయాకర్ స్థానిక వార్డు సభ్యులు పెద్దబోయిన రాజన్న. సామల రాజు. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు చెల్లించాలి

దుగ్గొండి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి శశిధర్ అన్నారు. మండలంలోని బొబ్బిరోని పల్లి, బల్వంతపురం గ్రామాల్లో బుధవారం ఇంటిపన్నుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు వంద శాతం వసూలు అయ్యే విధంగా చేయాలన్నారు. గృహ లబ్ధిదారులు నల్లా, ఇంటి పన్నులు చెల్లించాలన్నారు. కారోబార్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయరాణి అన్నారు. మండలంలోని తిమ్మంపేట అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం దంపతులకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల తల్లులతో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందేవిధంగా చేస్తామన్నారు. ఆటపాటలతో పిల్లలకు విద్యను బోధిస్తామన్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్యను పెంచేవిధంగా ప్రతి ఒక్కరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిల్పిత ఉపాధ్యాయురాలు సృజన, అంగన్‌వాడీ టీచర్లు సోమ స్వరూప, బోద అరుణాదేవి, సాంబలక్ష్మి, భారతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే బాలల ఎదుగుదసూపర్వైజర్ హేమలత

నల్లబెల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



బాలలకు అనునిత్యం పౌష్టిక ఆహారాన్ని అందిస్తేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుదల ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం హేమలత పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో బుధవారం సర్పంచ్ మంద సుజాత అధ్యక్షతన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికా కార్యక్రమాన్ని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో వంటల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ. బాలలకు అనునిత్యం నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందిస్తేనే వారి ఎదుగుదలకు దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం తల్లులకు పౌష్టికాహారం తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, అంగన్వాడి టీచర్ల సంఘం మండల అధ్యక్షురాలు. వెంకటలక్ష్మి. స్థానిక అంగన్వాడీ టీచర్లు కస్తూరి. కవిత. పద్మ. పూలమ్మ. సాలమ్మ. ఆయాలు.తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగణన విధులకు సీనియారిటి ప్రతిపాదికన ఎంపిక చేయాలి

చిన్నగూడూరు,ఏప్రిల్1,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన–2027 కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు సీనియారిటి ప్రాతిపాదికన విధులు కేటాయించాలని టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన విధుల కేటాయింపులో గర్భిణిస్త్రీలు, 100శాతం వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. వెంకట్రామనర్సయ్య, వెంకటేశ్వర్లు, సుగుణాకర్, సురేష్, వెంకన్న, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన చైర్మన్

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ విలీనగ్రామమైన ముత్తోజిపేట 2వ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరెలను మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు సౌకర్యం,వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో పాటు ఇంద్రమ్మ చీరల పంపిణీతో మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో అవసరం ఉన్న చోట మహిళా సమాఖ్య భవనాలను నిర్మిస్తామని వారు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ అందజేస్తామని అన్నారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్‌ని సన్మానించిన స్వయం సహాయక సంఘ సభ్యులు 2వ వార్డు మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ పొన్నాల మనిషా ప్రకాష్, శ్రీరామోజు రోజా రాణి,స్వయం సహాయక సంఘ సభ్యులు,2వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్

నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలోని తోపనపల్లి గ్రామానికి చెందిన చెన్నబోయిన వెంకన్న కుమారుడు చెన్నబోయిన హరీష్ కుమార్ యాదవ్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాదులు ఆశీర్వదించారు. పెండ్యాల శ్రీనివాస్, గట్ల వరుణ్, దేవన బోయిన విజేందర్, తోపనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొత్తపెల్లి రత్నం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరే సూరయ్య, కక్కర్ల రాజు, అంబటి ఇంద్రసేనారెడ్డి, సింగారపు చంద్రహాస్, కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ మహమ్మద్ జానిమియా, బండారి రమేష్ గౌడ్, బండారి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

**అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తెలిపారు. జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా కొనసాగుతున్నాయని చెప్పారు.బుధవారం ఏటూరునాగారం, తాడ్వాయి మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సహకార శాఖ 81, ఐకెపి 52, ఎఫ్‌పీఓ 7 కేంద్రాల ద్వారా మొత్తం 140 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలిస్తూ, రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రభుత్వ చెల్లింపులు త్వరగా వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించి, రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా హార్వెస్టర్ యజమానులు, తహసీల్దారులు, ఆదర్శ రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఏటూరునాగారం, తాడ్వాయి, ములుగు ప్రాంతాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేన్, డీఎం కృష్ణవేణి, సహకార శాఖ అధికారులు, ఐకెపి, ఎఫ్‌పీఓ ప్రతినిధులు, స్థానిక తహసీల్దారులు, వ్యవసాయ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ కొనసాగిస్తూ అధికారులు ముందుకు సాగుతున్నారు.

# మహిళల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి సీతక్క

**సమాఖ్య భవనాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం తో వారికి మెరుగైన సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బుధవారం ములుగు మండలం మదనపల్లి గ్రామంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే జగ్గంపేట గ్రామంలో సీఆర్ఆర్ నిధులు రూ.1.50 కోట్లతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.అదే సమయంలో మదనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. జగ్గంపేట గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. .. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. .. రూ.1.50 కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళలు సమావేశాలు నిర్వహించు కునేందుకు ఆధునిక సమాఖ్య భవనాలు నిర్మిస్తున్నామని, మహిళా సంఘాలకు వడ్డీరహిత రుణాలు అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, గ్రామ సర్పంచులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పండగలా గ్రామ సభలు నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి నిర్వహించనున్న గ్రామ సభలు, మున్సిపల్ వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సభల ఏర్పాట్లపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ సభలు, మున్సిపల్ సభలను పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు.ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ముందస్తు ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. అలాగే కొత్త పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామ సభల్లో వివరించాల్సిన అంశాలు రైతు భరోసా, రుణమాఫీ అమలు,ధాన్యం సేకరణ, రూ.500 బోనస్,ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ (200 యూనిట్లు వరకు)రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం,గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు,లబ్ధిదారుల పేర్లు సైతం సభల్లో చదివి వినిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ సభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టెంట్లు, షామియానాలు, తాగునీరు, ముఖ్యమంత్రి సందేశం వీక్షణకు టీవీ వంటి మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామ సభకు ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రేషన్ కార్డుదారులకు శుభవార్త

**మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. రాబోయే తీవ్ర ఎండల దృష్ట్యా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మార్చి నుంచే ఎండలు తీవ్రంగా ఉండటం, రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ జరుగుతుండగా, ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున బియ్యం అందిస్తున్నారు. ములుగు జిల్లాలో సుమారు 1.02 లక్షల రేషన్ కార్డులు ఉండగా,మూడు నెలల కోటాగా మొత్తం 5,490 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్ తెలిపారు. అయితే, ఒకేసారి మూడు నెలల బియ్యం తీసుకునే సమయంలో కార్డుదారులు మూడు సార్లు వేలిముద్ర ఇవ్వాల్సి ఉంటుందని, సర్వర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ ప్రక్రియను సాఫీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం

**ఇంగ్లీష్ టీచర్ ఝాన్సీకి పురస్కారం.**



**ములుగు ప్రభాత వార్త,** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా పనిచేస్తున్న వై. నాగ ఝాన్సీకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల హన్మకొండలో నిర్వహించిన స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఉగాది పురస్కారాల్లో భాగంగా ఈ అవార్డు ప్రకటించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ గిరిజన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధనలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఝాన్సీని అభినందించారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఖలీల్, ఇతర బాధ్యులు, విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పై కళాజాత

**ములుగు ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్ జిల్లాసమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గ ఆదేశానుసారం స్థానిక ములుగు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాకారులు పర్యావరణ పరిరక్షణ మత్తు పదార్థాల నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు ఇంకుడు గుంతలు తీసి నీటిని నిలువ చేసుకోవాలని ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏప్రిల్ 2వ తేదీన జరగబోయే గ్రామ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కళాకారులు కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం కోఆర్డినేటర్ రాగుల శంకర్ కళాకారులు రహీముద్దీన్ ,విజయ్, కిషన్, భాస్కర్, తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

త్వరలోనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు.

మల్లంపల్లిలో పర్యటించిన మంత్రి సీతక్క.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని, త్వరలోనే మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం పది లక్షల రూపాయల నిధులతో గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, సి ఆర్ ఆర్ 72.50 లక్షల రూపాల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని మల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడగానే మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. నూతన మల్లంపల్లి మండల కేంద్రం లో మండల సమైక్య భవనాలు రెండు నిర్మిస్తున్నామని, పరిపాలన సౌలభ్యం కోసం ఎంపీడీఓ, ఎంఆర్ఓ ఆఫీసులను ఒకే చోట మండల సముదాయ భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని అంగడి స్థలాన్ని మాస్టర్ ప్లాన్ తో ప్రజల అవసరాల కోసం అభివృద్ధి చేస్తామని, త్వరలోనే పోలీస్ స్టేషన్ మరియు అవసరమైన సిబ్బందిని కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించేలా గ్రామసభల ద్వారా దరఖాస్తులను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు రూపాయలు అందించే విధంగా ఇందిరమ్మ జీవిత బీమాభి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఖిఅక్షరమాలభి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 7 లక్షల మంది మహిళలు చదువుకోవడం గర్వ కారణమని, ములుగు జిల్లా నుంచి పరీక్ష రాసిన మహిళలను అభి నందించారు. ఈ నెల 14న ఫలితాలు రాగానే ఉత్తీర్ణులైన వారిని సత్కరించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 18 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. సిఆర్ఆర్, ఎంఆర్ నిధులతో జిల్లాలో 60 నుండి 70 శాతం మేర రోడ్ల పనులు పూర్తయ్యాయని, జిల్లాలో 40 వీఓ భవనాలు, కొత్తగా మంజూరు అయినా గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణా నికి అధిక ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో నీటి వనరుల వినియోగం కోసం వాగులపై చెక్ డాం నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మల్లంపల్లి సర్పంచ్ శ్యామ్ రావు, ఉప సర్పంచ్ అంకం సురేష్ , గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ, శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సునీత, మండల ప్రత్యేక అధికారి కృపాకర్, యం పి ఓ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## భద్రతా పరికరాలు లేకుండా విద్యుత్ పనులు చేయొద్దు

విద్యుత్ సిబ్బందికి ఎస్ఈ ఆనందం కఠిన ఆదేశాలు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** క్షేత్రస్థాయిలో విద్యుత్ పనులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించి పనిచేయాలని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం ఆదేశించారు. హెల్మెట్, హ్యాండ్ గ్లౌజులు, ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని స్పష్టం చేశారు. గతంలో మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ కొన్ని చోట్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. భద్రతా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "ఉద్యోగుల ప్రాణ భద్రతే మా అగ్రప్రాధాన్యత" అని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం సిబ్బందికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్సీ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ ప్రక్రియను సులభతరం చేసి, తప్పిదాలను తగ్గించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి రోజు సెక్షన్ కార్యాలయాల్లో "పెప్ టాక్" నిర్వహిస్తూ భద్రతపై అవగాహన పెంచుతున్నామని తెలిపారు. జీరో ప్రమాదాల లక్ష్యంతో డీఈ (టెక్నికల్) అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు. ప్రతి ఉద్యోగి జీవితం అమూల్యమని, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఈ మరోసారి స్పష్టం చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 1:



మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ పాండే మణికంఠ స్వామికి ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు .అనంతరం స్వామివారికి పాలు, పెరుగు ,నెయ్యి ,తేనె ,చక్కెర , పంచామృతాలు ,పసుపు కుంకుమ చందనం విభూతి సుగంధ ద్రవ్యాల చే కన్నుల పండుగగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తజన సమూహం నడుమ మణికంఠునికి పుష్పాభిషేకం నిర్వహించి పడి వెలిగించారు. ఈ సందర్భంగా దీపాల కాంతుల్లో దివ్య స్వరూపుడు అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తజనం తిలకించి భక్తి పారవశ్యానికి లోనయ్యారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, కోశాధికారి పర్వతాల లాలయ్య , కమిటీ సభ్యులు అజ్మీర సమ్మయ్య, వంగరి గోపి, మరియు అటిక కృష్ణ, మైనర్ బాబు, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, గాదే వెంకటేశ్వర్లు, వసంత రమేష్ ,ముంజ రాజేందర్, నరేష్ మడిగెల, పర్వతాల అన్వేష్, గొర్ల ప్రసాద్,, హనుమాన్ మాల ధారణ స్వాములు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనగర్ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

మల్లంపల్లి ,ప్రభాతవార్త:



బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర, శ్రీనగర్ సర్పంచ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసే గ్రామ సభలో ప్రజలు తమ గ్రామ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు.

## ప్రధానమంత్రి యుగా స్కీం ప్రారంభించిన విద్యుత్ శాఖ

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి యుగా స్కీం క్రింద ఉచిత మీటరు మరియు స్విచ్ బోర్డు ఫిట్ చేయడం జరిగింది. ఈ స్కీం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ మీటర్లు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సమ్మిరెడ్డి లైన్మెన్ వేణు ,సిబ్బంది వేణు, రంజిత్ మరియు నవీన్ మరియు అంగన్వాడి టీచర్ మద్దినేని జయలక్ష్మి , గ్రామ సర్పంచ్ లావుడియా జోగానాయక్ , ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ , గ్రామ కార్యదర్శి రబ్బాని పాషా అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది దొంగరిఅశోక్ , జెట్టి సోమయ్య జి కృష్ణ కిషోర్ తుంగపాటి మధు అజ్మీర హరి లావుడియా కిషన్ , అజ్మీర నారాయ ణ కొమ్మువరపు సత్యనారాయ ణ, కొమ్మవరపు బాబి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రామాలయం బోర్డు డైరెక్టర్ గా సురేందర్ బాబు

**మంగపేట ఏప్రిల్, ప్రభాతవార్త.** తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి అధ్వర్యంలో తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దుర్గం శివప్రసాద్ ,బోడ శివయ్య అధ్యక్షతన నూతనంగా భద్రాచలం శ్రీ కొందండ రామాలయం బోర్డు డైరెక్టర్ గా నియామకం అయినా పూజారి లక్ష్మి నర్సయ్య రాజకీయ వారసుడు పూజారి సురేందర్ బాబు వారి స్వ గ్రామం తిమ్మంపేట లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, మంగపేట అంబేద్కర్ విగ్రహం ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ, మండలం ప్రధాన కార్యదర్శి మండల నాయకులు దాసరి ఎల్లన్న మైప లాలయ్య, బోడ బొర్రయ్య, బాసారికారి నాగార్జున్, పుల్లూరి తిరుపతి, గోనె నాగేష్ కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, గోమసు నర్సింహా రావు, గడల శ్రీకాంత్, గోమాసు లక్ష్మీనారాయణ, బొంబోతుల మురళి, తదితరులు పాల్గొన్నారు.



## మచ్చపూర్ గ్రామంలో తల్లుల అవగాహన సదస్సు.

ధనలక్ష్మి అంగన్వాడి టీచర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో తల్లుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని టీచర్ ధనలక్ష్మి తెలిపారు. బుధవారం అంగన్వాడీ సెంటర్లో సర్పంచి జంపాల ప్రభాకర్ హాజరై



మొదట అంగన్వాడి ప్రాముఖ్యతను తల్లులకు పిల్లలకు వివరించారు. పౌష్టికాహారం విలువను తెలియజేస్తూ తల్లులు పిల్లలు అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్.బి.ఎస్.కె డాక్టర్ శ్రీనివాస్ ఆరోగ్య ప్రాముఖ్యత, మరియు పరిశుభ్రత గురించి దానివల్ల కలిగే లాభాలు నష్టాలు, క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు తల్లులు పిల్లలు కిశోర బాలికలు బాలింతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**పరకాల ఏప్రిల్ 1 (ప్రభాత వార్త**

) నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన, డిజిటల్ తరగతులు, ఆధునిక ప్రయోగశాలలు మా కళాశాలలో ఉన్నాయంటూ.. మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌ను పెంచేందుకు సిబ్బంది వినూత్న కార్యక్రమం చేపట్టారు. నాణ్యమైన విద్య కోసం విద్యార్థులు పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పరకాల పరిసర గ్రామాలను, పట్టణంలో తిరుగుతూ కళాశాలలోని వసతులు, నూతన కోర్సులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సౌకర్యాల గురించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలుపుతూ నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలోనే చేరాలని ఇంటింటా ప్రచారాన్ని చేపడుతున్నామని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్



తెలిపారు. అధ్యాపకులు నాలుగు బృందాలుగా ఏర్పడి పరకాల మున్సిపాలిటీ పరిధిలో గల ఆయా వార్డులను, పరకాల నియోజకవర్గ మండలాల గ్రామాలను సందర్శించి వార్డు కౌన్సిలర్స్. సర్పంచ్ లతో పాటు విద్యార్థిని విద్యార్థులకు కళాశాల గురించి తెలియజేస్తూ ఇంటింటే ప్రచారం నిర్వహిస్తున్నారు. త్వరలోనే నూతన కళాశాల భవనం కూడా అందుబాటులోకి రానుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు

## బియ్యం పంపిణీ చేసిన కౌన్సిలర్లు

**పరకాల ఏప్రిల్ 1 (ప్రభాతవార్త )**

మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో రేషన్ షాపులో బుధవారం మూడు నెలల కోటా మొదటి బియ్యం పంపిణీ మున్సిపల్ 16,19,21 వ వార్డు కౌన్సిలర్లు బండి శ్రీధర్, కొయ్యడ శ్రీనివాస్, సుదమల్ల రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా చూడటమే ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,



పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేయాలని డీలర్ను కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలిపెల్లి స్వామి, బండి రాజేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ అంజాద్ అలీ పదవీ విరమణ

**ఏప్రిల్ 01, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సీనియర్ నాయకులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్ గా పదవీ విరమణ పొందిన అంజాద్ అలీ ఆత్మీయ అభినందన సభ హనుమకొండ లోని టీజీవో భవన్ లో జరిగింది. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో మాజీ అధ్యక్షులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, రాష్ట్ర టీఎన్జీవోల సంఘం మాజీ అధ్యక్షులు !! టి.ఎస్.పీ.ఎస్.సి మాజీ మెంబర్ కారం రవీందర్ రెడ్డి గార్లు హాజరయ్యారు. మరొక అతిథి కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ల సౌభ్రాతృత్వానికి సూచికగా రంజాన్ పండుగను వేడుకలా నిర్వహించేవారని అదేవిధంగా మిగితా హిందూ మరియు క్రిస్టియన్ పండుగలను కూడ అదే స్ఫూర్తితో జరుపుకునే వారని అభినందించారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్జీవో కోశాధికారిగా, టీజీవో ఉపాధ్యక్షునిగా, జనగామ జిల్లాకు తొలి టీజీవో అధ్యక్షునిగా వివిధ హోదాలలో పనిచేసి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘానికి , టీఎన్జీవో యూనియన్ కు ఎనలేని సేవ చేశారని అభినందించారు. ఈ సమావేశంలో టిజీవో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకవరం శ్రీనివాస్ కుమార్, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, టిజీవో వరంగల్ జిల్లా



కార్యదర్శి ఫణి కుమార్, టీజీవో రాష్ట్ర కార్యదర్శులు కోలా రాజేష్, కిరణ్ కుమార్ గౌడ్, ఆస్నాల శ్రీనివాస్, హనుమకొండ టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా టీఎన్జివో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్యా నాయక్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల అధికారులు, ఉద్యోగులు మరియు అంజద్ అలీ బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. టీజీవో కోశాధికారి రాజేష్ కుమార్, హనుమకొండ జిల్లా టీఎన్జీవో కార్యదర్శి సోమయ్య, వెంకటేశ్వర్లు, అన్వర్ హుస్సేన్, చంద్రశేఖర్, సారంగపాణి, ట్రేసా నాయకులు రాజ్ కుమార్, రఘుపతి రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో అండ్ టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, మాధవి, పవిత్ర, మాధవ రెడ్డి, సతీష్ రెడ్డి, రవీంద్ర, వాసం శ్రీనివాస్, ఖాజా, హసన్, సురేష్ కుమార్, సాయిరాజ్, సతీష్, రాజేష్ రెడ్డి, రమణారావు, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డానియల్, కొర్నేలియస్, అమర్, జగదీశ్వర్, ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## ఆత్మకూరు మండల కేంద్రంలో చలివేంద్రాలు లేక ప్రయాణికుల ఇక్కట్లు

**ఆత్మకూర్, ప్రభాతవార్త మార్చి 30**

:వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో చలివేంద్రాలు లేక పోవడంతో ప్రయానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో ఎండ తాకిడి ఎక్కువగా ఉండటంతో బయటకు వెళ్లే వారు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. పలు గ్రామాల నుంచి పనుల కోసం వచ్చిన వారు దాహార్తి కి ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు బస్టాండ్, ప్రాంతాల్లో కనీసం చల్లని తాగునీరు అందించే చలివేంద్రాలు లేకపోవడం ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే వారందరూ అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారు. ఈసారి ఇంకా ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ఇక్కట్ల కు గురవుతున్నారు. ప్రధాన ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు




## వంద పడకల ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే

**పరకాల ఏప్రిల్ 1(ప్రభాత వార్త )**

పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతినా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితం అయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇప్పించామని అన్నారు. త్వరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పరకాల మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## నేడు హనుమాన్ విజయయాత్ర

**పరకాల ఏప్రిల్ 1( ప్రభాత వార్త )**

విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం పరకాలలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఇందుకు పట్టణంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణాన్ని కాషాయ జెండాలు, తోరణాలతో అలంకరించారు. స్థానిక బొడ్రాయి వద్ద పూజలు చేశాక, ప్రారంభమయ్యే విజయ యా త్ర పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి మొగుళ్లపల్లి రోడ్డులోని భక్తాంజనేయ స్వామి ఆలయం తోరణం వద్ద ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. దేవాలయాలు, పలు సంఘాల ఆధ్వర్యం లో శోభాయాత్రకు స్వాగతం పలికి మజ్జిగ, నీళ్లు, పులిహోర ప్యాకెట్లు అందజేయనున్నా రు. ఇందుకోసం పలు ప్రాంతాల్లో స్వాగత ఫ్లెక్సీలు, వేదికలు ఏర్పాటుచేశారు. హిందువులందరూ యాత్రలో పాల్గొనాలని కోరారు. కాగా శోభాయాత్రను పురస్కరించుకొని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు. భక్తిభావంతో ర్యాలీ నిర్వహించాలని, ఇతరులను కించపరిచే విధంగా వ్యవహరించవద్దని సూచించారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ధర్మసాగర్ ఏప్రిల్ 1( ప్రభాత వార్త )**

ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామం వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఐదుగురు గాయపడ్డారు. కారులో తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. మృతులు ఒకే కుటుంబానికి చెందినవారిగా సమాచారం. వరంగల్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది



## గంజాయి కేసులో ఐదుగురికి 20 ఏళ్ల కారాగార శిక్ష

**ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 1:**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురు నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించినట్లు స్థానిక సీఐ సంతోష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం 2017 డిసెంబర్ 20న ఆత్మకూరు మండలం చౌల్లపల్లి శివారు లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 100 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో పాల్గొన్న పవురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్, పరిపల్లి కార్తిక్, అనంతుల సాంబయ్య, కొక్కరకొండ చంద్రయ్యలను పోలీసులు అరెస్టు చేసి ఎన్‌డిపిఎస్ చట్టం , వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కేసును మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణకు సమర్పించారు. కేసును విచారించిన న్యాయమూర్తి బి. అపర్ణ దేవి నిందితులపై ఉన్న ఆరోపణలు రుజువయ్యాయని తేల్చి ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కాగా ఈ కేసులో అప్పటి ఆత్మకూరు ఎస్సై బి. రవీందర్ ఫిర్యాదు చేయగా, ఆత్మకూరు సీఐ కె. రాజ్యలక్ష్మి ్ర దర్యాప్తు నిర్వహించారు. కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసులో లైజన్ ఆఫీసర్‌గా ఏఎస్ఐ కె. పరమేశ్వరి, సీడీఓగా పీసీ ఆర్. ఉమేష్ పనిచేశారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు..

## మూడు నెలల సన్న బియ్యాన్ని పంపిణీ

**రాయపర్తి ప్రభాత వార్త ఏప్రిల్ 1**

రాయపర్తి మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో మూడు నెలల సన్న బియ్యం రేషన్ కార్డ్ దారులకు గ్రామ సర్పంచ్ గారి సంద్ర బిక్షపతి రేషన్ షాపు డీలర్ నాగరాజు రేషన్ షాపులో బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మచ్చ రమేష్, రేషన్ కార్డు లబ్ధిదారులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

**జిల్లా కలెక్టర్, కుడా**

**చైర్మన్,శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

గీసుగొండ ఏప్రిల్ 1 ప్రభాతవార్త.



ఈరోజు బుధవారం గీసుగొండ మండలం కొనాయమాకుల వద్ద గల ఖిపి ఎస్ ఆర్ఖి గార్డెన్ లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన సంగెం, గీసుగోండ మండలాల పరిధిలోని రైతులకు" రాజీవ్ టౌన్ షిప్ "లో నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ల డా .సత్య శారద, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ ఈ సందర్భాన్ని భూ నిర్వాసితులు ఉపయోగించుకొని వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం అందించే సహాయం తీసుకుని ఇండ్లు నిర్మించుకోవాలని కాలయాపన జరిగినట్లయితే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చే ఫండ్స్ ల్యాప్స్ అవుతాయని భూనిర్వాసితులకు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటామని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో మాట్లాడి టెక్స్టైల్ పార్క్ పనులను వేగవంతం చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పనులు ప్రారంభించినప్పటికి అనుకున్న స్థాయిలో జరుగలే దన్నారు .అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని అన్నారు.ప్రభుత్వ ఉద్దేశం టెక్స్టైల్ పార్కులో అన్ని విభాగాలను పూర్తి చేసి అత్యధిక స్థాయిలో ఆజంజాయి మిల్లు మాదిరిగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నది. ప్రస్తుతం ఒకటి , రెండు ప్లాంట్లు నడుస్తున్నవి అందులో 300 నుంచి 4 00 మంది కి ఉద్యోగ ఉపాధి లభిస్తుంది. ఈ విషయములో మన జిల్లా కలెక్టర్ సత్య శారద చొరవ తీసుకొని పనులు వేగవంతం చేయడానికి అనేక పర్యాయాలు విసిట్ చేయడం జరిగింది. అందుకు జిల్లా మెజిస్ట్రేట్ కు అభినందనలు తెలియజేస్తున్నాము. భూ నిర్వాసితులకు 1 ఎకరం భూమి టెక్స్టైల్ పార్కుకు ఇస్తే ప్రభుత్వం 100 గజాల భూమిని ఇస్తూ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామ అన్న మాటలో భాగంగా ఎకరం కంటే తక్కువ పోయిన 183 మందికి లెక్క ప్రకారం 50 గజాల మాత్రమే వచ్చింది. దానిని ప్రభుత్వం పునరాలోచించి 50 గజాల లో ఇందిరమ్మ ఇల్లు కట్టడం సాధ్యం కాదు అని గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీధర్ బాబు కి తెలుపడం జరిగింది వారు ముఖ్యమంత్రితో మాట్లాడి 75 గజాలకు పెంచారు . ప్రస్తుతం ప్రభుత్వం ఇల్లు కట్టించడానికి సన్నాహాలు చేస్తుంది.ఇదే నిజమైన ఇందిరమ్మ పాలన అన్నారు.రాజీవ్ గాంధీ టౌన్ షిప్ అభివృద్ధి పనులకు ఇప్పటికే 80 కోట్లు ఖర్చు చేసి పనులు చేస్తున్నామని, దీనికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో పూర్తి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అందులో భాగంగానే ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు, డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణం, 11 కె.వి 3 ఫేజ్ 5 వైర్ ఎల్టీ లైన్స్, కొత్త ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన అనంతరం భూ నిర్వాసితులకు గృహ నిర్మాణం కోసం 863 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసామన్నారు. వీరికి ఇళ్ల స్థలాల కేటాయింపులో లేఔట్ చేసిన వారికి డ్రా సిస్టం ద్వారా ప్లాట్లు కేటాయించామని అన్నారు.ప్రాంత అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కూడా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు, కూడా చైర్మన్, అడిషనల్ కలెక్టర్, సీఈవో ,ఇతర జిల్లా , మండల అధికారులు,టెక్స్టైల్ పార్క్ కు అనుసంధానంగా ఉన్న గ్రామపంచాయతీల సర్పంచులు, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ అధికారులు, రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకోవడానికి వచ్చిన భూ నిర్వాసితులు ,గ్రామ ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాయంపేట(హ) గ్రామంలో శ్రీ ఆది మహాలక్ష్మి పాంచాల రాయస్వామి జాతర

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలో ని శాయంపేట ( హ) గ్రామంలోఈరోజు శ్రీ ఆది మహాలక్ష్మి ౖ పాంచాల రాయస్వామి తిరునాళ్లు ఘనంగా జరుగుతున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ .సత్య శారద, అడిషనల్ కలెక్టర్: సంధ్యారాణి, ఇతర జిల్లా, మండల అధికారులు, రాజకీయ నాయకులు స్వామివారి దర్శనానికి విచ్చేశారు, వీరిని ఆలయ అర్చకులు కొండపాక రామ్ మూర్తి, రాజగోపాలాచార్యులు గ్రామ సర్పంచి గాలి యాకయ్య, ఉపసర్పంచ్ ఊరుకొండ అనిత గారలు పూర్ణకుంభంతో ఆహ్వానించడం జరిగింది. అనంతరం పాంచాలరాయ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ సిఐ .విశ్వేశ్వర్,ఎస్ఐ .కుమార్ ,డివిజన్, గీసుకొండ ,సంగెం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామంలోని వార్డు నెంబర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యదర్శి, కారోబార్, హనుమాన్ స్వాములు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడిగా రంగు రవి

వరంగల్ సిటి ఎప్రిల్1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. సంఘంలోని సభ్యులందరి ఏకాభిప్రాయంతో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన రంగు శివ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర సలహాదారుడిగా దుగ్గొండికి చెందిన చెలికాని రాజు, రాష్ట్రజిల్లా సమన్వయకర్తగా గాదె అభినవ్ ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్ ప్రకటించారు. శివ అంకితభావం, నిరంతర శ్రమను గుర్తించి పూర్తి మద్దతుతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నిక అనంతరం రంగు శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సమీప భవిష్యత్తులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఖిభూభారతిఖి కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వేలు పూర్తిచేసి రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని అన్నారు. దానికితోడు సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సాధన కోసం నిరంతరం కృషిచేస్తానని ఉద్ఘాటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి రాజు తో పాటు రాష్ట్ర, జిల్లా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడంమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి**

గీసుగొండ ఏప్రిల్1ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని వంఛనగిరి గ్రామంలో ఖి మైనాల శ్రావణ్ కుమార్ఖి నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా: సత్య శారద , పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులను శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ .ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతోసంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి ,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు..

## కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుంది

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్**

వరంగల్ సిటీ ఎప్రిల్ 1 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అన్నారు. ఇటీవల వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 34 వ డివిజన్లో శివనగర్ కు చెందిన విద్య మారి ప్రశాంత్ నాయి బ్రాహ్మణ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ తో కలిసి భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ తరుపున కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నివేళలా ఆండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నగదు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు ఇంకనూ రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో అందేలా చూస్తానని మట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్లకు ఇరువై ఏళ్ల జైలుశిక్ష

**ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ ఆర్.సంతోష్**

వరంగల్ క్రైం/ఆత్మకూరు ఎప్రిల్ 1 ప్రభాతవార్త



గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు శాయంపేట, ఆత్మకూర్ మండలాలకు చెందిన పావురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్, పరుపల్లి కార్తీక్, అనంతుల సాంబయ్య కొక్కరకొండ చంద్రయ్యలు ఓ ముఠాగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతంలో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఎక్కువ మొత్తంలో మహారాష్ట్రలో విక్రయించేవారు. రహస్యంగా కార్లో స్మగ్లింగ్ పాల్పడుతున్న ఐదుగురు నిందితులను ఆత్మకూరు పోలీసులు చౌలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అరెస్ట్ చేసి వీరి నుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాజలక్ష్మి ౖ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నేరం రుజువు కావడంతో న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదించగా, ప్రస్తుతం ఇన్స్ స్పెక్టర్ ఆర్.సంతోష్,కోర్టు లైజన్ మహిళా ఆఫీసర్ కె. పరమేశ్వరి, కానిస్టేబుల్ ఆర్. ఉమేష్ పలువురు సాక్షులను కోర్టులో హాజరుపర్చారు.

## టి ఆర్ ఎస్ ప్రభుత్వం సాంక్షన్ చేసిన మైనారిటీ ఫండ్ ను తిరిగి ఇప్పించాలి

గీసుగొండ ప్రభాతవార్త



ఈరోజు సాయంత్రం గీసుగొండ మండల పాస్టర్స్, గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ. పోలేపాక సుమన్,కుడా చైర్మన్, హనుమకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.ఇనగాల వెంకట్రాం రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి గత టిఆర్ఎస్ ప్రభుత్వం సాంక్షన్ చేసిన మైనారిటీ ఫండ్ ను తిరిగి ఇప్పించుటకు కృషి చేయాలని కోరారు. వారు స్పందించి క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించుటకు కృషిచేసినారు. మండల పాస్టర్స్ ఇనగాల వెంకటరామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గీసుగొండ కాపరుల చైర్మన్ సైదా నాయక్ మండల కాపరుల సలహాదారులు గాదే ప్రభుదాస్.కోట విజయ్ కుమార్ మండల ముఖ్యులు కేదాసి ఆదాం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడే యోధులకు వందనం..!

**- ఈఎంటీలు సమాజానికి అసలైన హీరోలు**

**- "నేషనల్ ఈఎంటీ డే" సందర్భంగా వారి సేవలు, ప్రాధాన్యత**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మనం ప్రతీ సంవత్సరం జరుపుకునే " నేషనల్ ఈఎంటీ" డే సందర్భంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు (ఈఎంటీలు) అందించే సేవలు సమాజానికి ఎంతో కీలకం. ప్రమాదాలు, హఠాత్‌గా సంభవించే అనారోగ్యాలు, విపత్తులు, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ముందుగా చేరి ప్రాణాలను కాపాడే వారు ఈఎంటీలే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే ప్రప్రథమంగా మన రాష్ట్రంలోనే ఈ 108సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి ఈసేవలను అట్టహాసంగా ప్రారంభించారు.



అనంతరం ఇది అన్ని రాష్ట్రాలకు విస్తరించింది. మన తెలంగాణలో ఎక్కడ ఏ అత్యవసర సంఘటనలు జరిగినా 24గంటలు అందుబాటులో ఉండి గోల్డెన్ అవర్ కాన్సెప్ట్‌లోప నిచేస్తూ జిల్లాలో 12అంబులెన్స్‌లో 24మంది మెడికల్



టెక్నీషియన్లు ప్రత్యేక శిక్షణ పొంది ప్రతీరోజు నిరంతరం పనిచేస్తున్నారు. జనగామ జిల్లాలో మార్చి 2025 నుంచి ఫిబ్రవరి 2026వరకు ఈఎంటీలు అందించిన సేవల వివరాలు ఇలా ఉన్నాయి. గాయపడిన సంబంధించి 2669కేసులు, ప్రెగ్నెన్సీకి సంబంధించి - 2240కేసులు, అపస్మారక స్థితిలో ఉన్న వారిని 918కేసులు, కడుపునొప్పికి సంబంధించి 1950కేసులు, బ్రీతింగ్‌కు సంబంధించి 1165కేసులు, కార్డియాక్ - 1139కేసులు, పాయిజన్‌కు సంబంధించి 734కేసులు, అస్వస్థతకు గురైన 493, ఆత్మహత్యాయత్నం -350, స్ట్రోక్ -276, అనిమియా అటాక్-540కేసులు ఫైర్-39, తదితర కేసులు3431 మొత్తం 15,944కేసులకు గాను సేవలు అందించినట్లు తెలిపారు.

**- ఈఎంటీలు ఎవరూ..? వారి కీలకసేవలు ఏమిటీ..?**

ఈఎంటీలు అంటే (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు) వీరు ప్రాథమిక వైద్యశిక్షణ పొందిన నిపుణులు అని, వీరు అంబులెన్స్‌లో ప్రయాణిస్తూ ప్రమాద స్థలాలకు చేరుకుని బాధితులకు మొదటి సహాయం అందిస్తారు. ఇక వారి సేవల విషయానికి వస్తే.. వీరు ప్రమాద స్థలాలకు వేగంగా చేరుకోవడం, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స నిర్వహించడం, అలాగే సీపీఆర్ వంటి అత్యవసర చికిత్సలు చేయడం, రోగిని ఆసుపత్రికి సురక్షితంగా తరలించడం తోపాటుగా వైద్యులతో సమన్వయంచేస్తూ చికిత్సకు సహకరిస్తుంటారు. ఐతే 108సేవలు అందించే వారి వేగం, నిర్ణయ సామర్థ్యం చాలా సందర్భాల్లో ప్రాణాలకు కాపాడుతుంది.

**- ప్రమాదాల మధ్య సేవ.. అలసట తెలియని యోధులు..:**

ఈఎంటీలు నిర్వహించే బాధ్యతల్లో రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, సహజ విపత్తులు ఇవన్నీకూడా ఈఎంటీల రోజువారీ పనిలో భాగమేనని, వారు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఇతరుల ప్రాణాలను కాపాడే సేవాభావం వీరిని ప్రత్యేకంగా నిలబెడుతుంది. కాగా, ఈఎంటీలు రోజూ 24గంటలు సిద్ధంగా ఉంటారు. వీరికి రాత్రి, పగలు అనే తేడా లేకుండా కాల్‌వస్తే చాలు వెంటనే స్పందిస్తారు. వారికి సెలవులు, పండుగలు అనేవి చాలాసార్లు ఉండవు అని సేవే వారికి ప్రధాన ధ్యేయం, లక్ష్యం.







**- సమాజానికి వారి ప్రాధాన్యం.. ఈఎంటీలకు గౌరవం-గుర్తింపు అవసరం..:**

సమాజంలో నిత్యం జరిగే ప్రమాదాలలో మరణాలను తగ్గించడం వారి ముఖ్య ప్రాధాన్యత. అలాగే ప్రమాదం సంభవించినప్పుడు సంఘటన స్థలానికి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి ప్రాథమిక వైద్యసేవలు అందించడం వారి ప్రాధాన్యతలో ముఖ్యభాగం. అదేవిధంగా నేషనల్ ఈఎంటీ డే సందర్భంగా సమాజానికి అసలైన హీరోలు వారేనని, ఈసందర్భంగా వారి సేవలను గుర్తించాలని, అలాగే వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని, ప్రజలు కూడా అత్యవసర సమయాల్లో వారికి సహకరించి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని, నేషనల్ ఈఎంటీ డే సందర్భంగా వారి సేవలకు మనందరం కూడా కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- 18ఏళ్లుగా సేవలు..: మామిడి రాకేష్ (ఈఎంటీ జనగామ)**

2008 నుండి గత 18సంవత్సరాలుగా 108లో సేవలు అందినస్తూ ఉన్నాము. గ్రామాల నుండి రోడ్డు ప్రమాద బాధితులు, గర్భిణీ స్త్రీలకు, విషంతాగిన, గుండెనొప్పి, వంటి బాధితులను ఆస్పత్రికి తరలించడమే గాక, జనగామ నుండి తదుపరి చికిత్స నిమిత్తం వరంగల్‌కి రిఫర్ చేసిన కేసులు కూడా తీసుకెళ్తూ ఉన్నప్పుడు గంటల తరబడి అంబులెన్స్‌లోనే తిరగాల్సి వస్తుంది. ఒక్కోసారి భోజనం చేయడానికి కూడా సమయం దొరకదు, అయినా అవన్నీ లెక్క చేయకుండా బాధితులకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ ఉంటాము.

**- ఈ వృత్తి దేవుడు నాకు ఇచ్చిన వరం..: బిల్ల రాజు** (లింగాలఘణపురం)

గత 2006 నుండి 108లో అంబులెన్స్లో ఈఎంటి విధులు నిర్వహిస్తున్నాను. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ పరిస్థితి నుండి కాపాడినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ వృత్తి దేవుడు నాకు ఇచ్చిన గొప్పవరంగా భావిస్తున్నాను.

- 108సంస్థలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నా..: పి.సతీష్‌కుమార్ (ఈఎంటీ)

నేను 108 సంస్థలో 18సంవత్సరాలుగా మన జనగామ జిల్లాలో 10సంవత్సరాలుగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విధులు నిర్వర్తించుచున్నాను. ఇప్పటివరకు నేను కష్టతరమైన ఎమర్జెన్సీ ప్రసూతికేసులు అంబులెన్స్‌లో డెలివరీ చేశాను. అనేక రకాల రోడ్డుప్రమాద క్రిటికల్ కేసులను, పాముకాట్లు వడదెబ్బ, మెడికల్ ఎమర్జెన్సీ కేసులకు సకాలంలో స్పందించి చికిత్స నిర్వహించినందుకు గాను వారిదగ్గర నుంచి మన్ననలు పొందినప్పుడు ఎంతో సంతోషంగా ఉంటుంది. ఈ సర్వీస్‌లో పనిచేయడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను.



# జనగామ వార్త



## ధాన్యం సేకరణ ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

**- కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :*

రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సజావుగా కొనుగోళ్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో



అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో రబీధాన్యం కొనుగోళ్లు జరగాలన్నారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, తడి కొలిచే పరికరాలు, గోదాముల సదుపాయం, టార్పాలిన్లు, గన్నీసంచులు, తాగునీరు, విశ్రాంతి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రసీదులు అందజేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డీఎంసీఎస్ హథీరామ్, ఆర్డీఓ శ్రీనివాస్ గౌడ్, డీఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ వసంత, డీసీఎస్ఓ పావని, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, పాల్గొన్నారు.

## పాఠశాలలదగ్గర మత్తుపదార్థాలు విక్రయిస్తే చర్యలు

*తరిగొప్పుల, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :*

పాఠశాలలకు దగ్గరలో సిగరెట్లు గాని, నిషేధిత పొగాకు సంబంధిత గుట్కా, మత్తు పదార్థాలను



అమ్మినచో చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ గుగులోతు శ్రీదేవి హెచ్చరించారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని పాఠశాలకు దగ్గరలో ఉన్న కిరాణా షాపులను బుధవారం తనిఖీ చేయగా, నిషేధిత సిగరెట్లు, గుట్కాలు షాపుల్లో విక్రయిస్తున్న పుప్పాల లక్ష్మీ, జంగిలి రవి అనే ఇద్దరిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీదేవి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*తరిగొప్పుల, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :*

రోడ్డు ప్రమాదంతో యువకుడు మృతి చెందిన సంఘటన తరిగొప్పుల మండలకేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిలువేరు రమేష్ (32) జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి ఒక ట్రాన్స్పోర్ట్‌కు సంబంధించిన ట్రాలీ వాహనంకు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సరుకు హైదరాబాదు నుండి ఖమ్మంకు తరలిస్తున్న క్రమంలో వాహనం పంచరుకాగా రోడ్డు పక్కకు ట్రాలీ నిలిపి తాను రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం రమేష్‌ను ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు కాగా వెంటనే హాస్పిటల్ కు తరలిస్తున్న తరుణంలో తుదిశ్వాస విడిచాడు. మృతునికి భార్య మానస ఇద్దరు కుమారులు హన్సిక, నియాన్సిక ఉన్నారు. అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన రమేష్ మృతిని చూసి కుటుంబం కన్నీరు మున్నీరవుతుంది.

# విద్యా బోధనకు కృత్యమేళాలు తోడ్పాటు

**-డీఈవో రంగయ్య నాయుడు**

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



విద్యా బోధనకు కృతమేళాలు ఉపయోగకరంగా ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు అన్నారు. నర్సంపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కృత్యమేళా బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కృత్య మేళంలో మండల స్థాయిలో 126 ఎగ్జిబిట్స్ లను ఉపాధ్యాయులు ప్రదర్శించారు. తెలుగులో 3 4 గణితంలో 33, ఆంగ్లంలో 34, ఈవీఎస్ లో 25 ఎగ్జిబిట్స్ రావడం జరిగింది. ఈ కృత్యమేళా నికి జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి 126 కుత్యమేళాలను పరిశీలన చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన కృత్య మేళాలలో ప్రతిభ కనబరిచిన 12 మంది ని ఉత్తమ ఎగ్జిట్ గా ఎంపిక చేయడం జరిగింది . ఉత్తమ ఎగ్జిబిట్స్ ను తయారుచేసిన ఉపాధ్యాయులను డిఈఓ రంగయ్య నాయుడు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డిఈఓ బి. రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయడానికి కృతమేళాలు తోడ్పాడు తా య న్నారు. ఉపాధ్యాయులు విభిన్న ఆలోచనల తో ఏర్పాటు చేసిన కృత్యమేళాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహా ద పడు తాయన్నారు. వివిధ స్థాయిలో నిర్వహిస్తున్న కృతమేళాలను ఉపాధ్యాయులు పరిశీలన చేసి వారి పాఠశాలలో ఉపయోగించు కోవాలన్నారు. సైన్స్ పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సైన్సు లో విజ్ఞానం అందించినట్లయితే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో కృత్యమేళా నిర్వహించి ఉపాధ్యాయులను చైతన్యపరిచిన మండల విద్యాశాఖ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఓ నాగేశ్వరరావు, మండల విద్యాధికారి కొర్ర సారయ్య పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం రవికుమార్ కృత్యమేళా జడ్జిలుగా వ్యవహరించిన దార్ల రవీందర్, శ్రీనివాస్, బిక్షపతి, గోపాల్ రావు, మర్ద వెంకటేశ్వర్లు, రాములు గోవర్ధన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలను విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త**



ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలను తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. (ఈ నెల )ఏప్రిల్ 10వ తేదీన హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ వ్యాసరచన పోటీలలో 8వ తరగతి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని తెలుగు ఇంగ్లీష్ మీడియాలలో వ్యాసాలు రాయాల్సి ఉంటుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై మాత్రమే వ్యాసాలు రాయాలని ఆయన సూచించారు. ఈ సదవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగపరచుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9959494937 అను నెంబర్ ను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల కమిటీ అధ్యక్షుడు పరికిరత్నం. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ అధ్యక్షులు పులి రమేష్ గౌడ్. మేరు సంఘం మండల కార్యదర్శి ఓదెల రవి. ఎల్ హెచ్ పి ఎస్ మండల కమిటీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీఫ్లోర్‌లీడర్

**నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



మండలంలోని అప్పలరావుపేట గ్రామ వాస్తవ్యులు జిల్లా శ్రీను రేణుక కూతురు వాసవి కృష్ణకాంత్‌ల వివాహ వేడుకకు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మండల నాయకులు కారింగుల సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వడ్డే సురేష్, బొంపల్లి రాజేష్, మాజీ ఎంపీటీసీ యాసం బాలకృష్ణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, మాజీ ఉప సర్పంచ్ మేర్గ రజితకుమారస్వామి, దొడ సతీష్, వడ్డే మనోహర్, ఆడెపు శ్రీనివాస్, బోళ్ల భూపాల్, బిర్రు బిక్షపతి, వార్డు సభ్యుడు బిర్రు సతీష్, షేక్ యాకుబ్, తిప్పాని సుభష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నర్సంపేట డిపో సెక్రటరీ ఓరుగంటి కొమ్మాలు అన్నారు. బుదవారం లేబర్ కోడుల రద్దుపై తెలంగాణ ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని, ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని, విదునయత్ బస్సుల విధానంలో మార్పు చేసి ఆర్టీసిలకే నిధులు ఇవ్వాలని, ఆర్టీసి కారినమకుల వేతన ఒప్పందాలు వెంటనే చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సాంబయ్య, మహేందర్, కె వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమాదేవి, శ్రీలత, సునీత, స్వప్న, నాగరాణి, పుష్పలీల, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఉత్తమ డైనమిక్ కపూల్ అవార్డు అందుకున్న కౌన్సిలర్ శ్రీదేవి శ్రీనివాస్

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ ఆధ్వర్యంలో సమిష్టిగా నిర్వహించిన ఉగాది పురస్కారాలు 2026కు సంబంధించి ఉత్తమ డైనమిక్ కౌన్సిలర్‌గా ఉత్తమ డైనమిక్ లీడర్ అవార్డును యాజమాన్యం అందించారు. ఈ సందర్భంగా శ్రీదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్‌గా నా సేవలను గుర్తించి మళ్లీ మాకు అవకాశం కల్పించిన వార్డు పట్టణ ప్రజలకు మరియు అందరి టీవీ మీడియా గ్రూప్ యాజమాన్యం గుర్తించి ఈ గొప్ప అవార్డును అందించడం గర్వంగా ఉందని మీరు అందించిన స్ఫూర్తితో వార్డులో పట్టణ ప్రజల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అందరి ఐక్యత, సహకారంతో ముందుకు వెళ్లి ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని అన్నారు.




## విలీన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**-చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్**

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



నర్సంపేటలో విలీన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. బుదవారం నర్సంపేట మున్సిపాలిటీలో విలీన గ్రామాలైన నాగుర్లపల్లి, పర్శునాయక్ తండా 16వ వార్డును మున్సిపల్ యంత్రాంగంతో సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండం లక్ష్మి రామానంద్ స్థానిక వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్‌గ్రామంలోని డంపింగ్ యార్డ్, బతుకమ్మ ఆడుటస్థలం, పల్లె దవాఖాన, మట్టి రోడ్లును, డ్రైనేజ్ వ్యవస్థను, వారు పరిశీలించారు. విలీనమైన గ్రామ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు పౌర సేవలను సమర్థవంతంగా అందించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తామని పారిశుధ్యం పట్ల ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, అవసరమున్న చోట వీధి దీపాల ఏర్పాటు చేస్తామని, పార్టీలకతీతంగా ఎలాంటి బేషజాలం లేకుండా 16వ వార్డు అభివృద్ధి కోసం కావాల్సిన నిధులను గౌరవ ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వార్డు ముఖ్యులు మేఘ్య నాయక్, శంకర్ నాయక్, క్రాంతి కుమార్, కొర్ర రాహుల్, కొర్ర రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి కళను నెరవేర్చింది ఇందిరమ్మ రాజ్యం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరిందనిపేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనలో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో సాధ్యమైనదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం 25వ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే లబ్ధిదారులకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాల్లో గ్రామ సభలు

**దుగ్గొండి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

నేటి నుండి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేకాధికారులకు సమావేశం జరిగింది. గ్రామ సభలను ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించాలన్నారు. అధికారులకు గ్రామ సభలకు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లెక్కల అరుందతి ఎంఆర్వో సమ్మక్క, ఎస్ఐ రావుల రణదీన్‌రెడ్డి, ఎంఈవో వెంకటేశ్వర్లు ఎంపివో శ్రీధర్‌గౌడ్, పశువైద్య అధికారులు సోమ శేఖర్, బాలాజీ, శారద, ఏపీఎం రమేష్, ఏపీవో శ్రీనివాస్, ఎఈ మంగిలాల్, డీపీ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు నూనె వేణుప్రసాద్, కొండాయిల్‌రెడ్డి, వైనాల రాజు, ఎస్కే యాస్మిన్, వాణి, శివకుమార్, సంతోష్‌కుమార్, సీఏలు సమ్మయ్య, రాజు, భద్రునాయక్, సీసీలు శారధ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 01:**

మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటలను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ, రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని, తద్వారా రైతుల ఆదాయం పెరిగే అవకాశముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి. మార్క్ ఫెడ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండీ రఫీ అధికారులు కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 01:**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా రికార్డులు, కేసుల పురోగతి, పెండింగ్ కేసులు మరియు విచారణ విధానాలను పరిశీలించి, సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడంతో పాటు మహిళలు, వృద్ధులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించి, నేరాల నియంత్రణ కోసం పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని మరియు సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలి

**పలిమెల ఇంచార్జ్ ఎంపీడీవో రవీంద్రనాథ్**

**కేజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో**

**పలిమెల, ఏప్రిల్ 1, ప్రభాత వార్త:**

మండలంలోని పంకెన గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా ఎంపీడీవో సిబ్బంది హాజరు పట్టికను, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ రిజిస్టర్‌ను చూసి, నిత్యావసర వస్తువుల నిల్వలను స్టోర్ రూమ్‌లో స్వయంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో నిబంధనలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలోని వంట గదిని సందర్శించిన ఆయన, విద్యార్థులకు వండుతున్న భోజన నాణ్యతను పరీక్షి ంచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ సహాయకులు సురేందర్, పంకెన పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బీసుల నరసయ్యకు ఘన సన్మానం

**కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాళే శ్వరం దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన బీసుల నరసయ్యని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ముక్తీశ్వర స్వామి ఆశీస్సులతో, మంత్రి శ్రీధర్ బాబు నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా బీసుల నరసయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రికి మరియు పార్టీకి ఎల్లవేళలా విధేయుడిగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. నరసయ్యని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చీమల రాజు, కామిడి వెంకటరెడ్డి, బొడ్డు మల్లయ్య, అక్కపాక మల్లయ్య, మరియు దోమల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార పంపిణీ సక్రమంగా జరగాలి

**పలిమెల ఇంచార్జ్ ఎంపీడీఓ రవీంద్రనాథ్**

**పలిమెల, ఏప్రిల్ 1, ప్రభాత వార్త**



మండల పరిధిలోని పంకెన గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రవీంద్రనాథ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ పాగే వైకుంటంతో కలిసి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రంలోని చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలతో మాట్లాడిన ఎంపీడీఓ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యమైన పోషకాహారాన్ని ప్రతిరోజూ అందించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదని పేర్కొన్నారు. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వసతులు, పౌష్టికాహారం మరియు ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయిలో పనితీరు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ హిమబిందు, గ్రామ ఉపసర్పంచ్ మేకల రాజమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నారాయణపురం గ్రామంలో విధులు నిర్వహించలేం

**ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన కార్యదర్శులు**

**రేగొండ ఏప్రిల్ 01 ప్రభాతవార్త :**



మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో విధులు నిర్వహించలేం అంటూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని పాలకవర్గం, సర్పంచ్ మధ్య సమన్వయం లేకపోవడంతో కార్యదర్శి ఒత్తిడి చేస్తున్నారని దీంతో పనిచేయలేకపోతున్నామని గతంలో పనిచేసిన కార్యదర్శులు వాపోతున్నారు. వారి మధ్య గొడవలతో విధి నిర్వహణలో ఆటంకం కలిగిస్తూ పంచాయతీ కార్యదర్శులతో మర్యాదగా మాట్లాడుతూ మానసికంగా వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న ఏ ఒక్క కార్యదర్శిలం కూడా నారాయణపురం గ్రామపంచాయతీలో పని చేయలేమని కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో వెంకటేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం నాయకులు పోషాల కుమార స్వామి, జీవిత, తుల్జా రాణి, రాజేందర్, శ్రీకాంత్, వంశీ, రాము, శంకర్, మమత, పద్మ, రాజ్ కుమార్, రమేష్ బాబు, ఉదయ్ శ్రీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 01, ప్రభాత వార్త:**



తమతోపాటు కలిసి చదువుతున్న మిత్రునికి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005వ సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మ్యాదరి రాజేందర్ తండ్రి మ్యాదరి దేవయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. దీంతో మ్యాదరి రాజేందర్ తో కలిసి చదువుకున్న స్నేహితులు తమ మిత్రుడికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వైనాల మహేందర్, బాల్త రాజు, అచ్చ మహేందర్, పల్లెబోయిన సురేష్, మంగళంపల్లి రమేష్, పావుశెట్టి అశోక్, కోడి మాల శ్రీనివాస్, రత్న చిరంజీవి, దండ్రే రమేష్, అచ్చ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక గ్రామసభలు

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 01:**

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజాపాలనప్రగతి ప్రణాళికపై గురువారం ఉదయం 10 గంటలకు మండలములోని అన్ని గ్రామ పంచాయతీల యందు. సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామసభలలో ప్రస్తుతం ఉన్నటువంటి పథకాలు మరియు రాబోవు కాలం ప్రారంబించపోయే పథకాల గురించి ప్రజలకు వివరముగా తెలియజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు పోస్తున్న 108సిబ్బంది

-జిల్లాలో 20అంబులెన్స్‌లు, 40మంది సిబ్బంది

-మహానేత జ్ఞాపకాల్లో 20ఏళ్లుగా సేవలు

-నేడు జాతీయ 108ఈఎంటీల దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో గాయపడినా, పొలం వద్ద పాముకాటు వేసినా, గుండెనొప్పి వచ్చినా.. కడుపులో బిడ్డ అడ్డం తిరిగినా టక్కున గుర్తుకు వచ్చేది 108అంబులెన్స్. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధులకు పెద్ద దిక్కు.. ఆపదలో ఆదుకునే సంజీవని, మహానేత దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా 2005ఆగస్టు15న ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన 108అంబులెన్స్ సేవలు వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. నేడు గురువారం ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కథనం మీకోసం..

జిల్లా వ్యాప్తంగా 20అంబులెన్స్‌లు సేవలందిస్తున్నాయి. ఇందులో ప్రత్యేక శిక్షణ తీసుకొని అత్యాధునిక పరికరాలతో 40మంది ఈఎంటీలు సేవలందిస్తారు. రెండు షిఫ్టుల వారిగా 24గంటల పాటు అందుబాటులో ఉంటూ రెండు దశాబ్దాలుగా ప్రజలకు



సంజీవనిలా పునర్జన్మను అందిస్తున్నారు. అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ప్రాథమిక వైద్యం అందిస్తూ ఆసుపత్రికి తీసుకెళ్తూ అడ్మిట్ చేసే వరకు అంకితభావంతో పనిచేస్తున్నారు. ఆడంబరాలు, పండుగలు, శుభకార్యాలకు దూరంగా ఉంటూ 108అంబులెన్స్ సేవలో పనిచేస్తున్న ఈఎంటీలు ఎందరో ప్రశంసలు అందుకుంటున్నారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో గర్భిణులు, రోడ్డు ప్రమాదాలు తదితర ఆపత్కాలంలో 5250ఎమర్జెన్సీ కేసులను డీల్ చేశారు. ఇందులో 340గర్భిణీలు, 655రోడ్డు ప్రమాదాలు, గుండె, పాముకాటు తదితర రోగాలకు సంబందించిన పేషెంట్లు ఉన్నారు.

**కష్టసాధ్యమైన డెలివరీలు చేశాం..**
**-వేమిశెట్టి నరేష్(ఈఎంటి)**

అంబులెన్స్‌లో గర్భిణులను తీసుకెళ్లే సమయంలో ప్రసూతి కాన్పు చేయడం దేవుడు మాకిచ్చిన అవకాశంగా భావిస్తున్నాం. క్రిటికల్ సమయంలో నార్మల్ డెలివరీతో తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడంతో కుటుంబంలో చూసే సంతోషం ఆకలిని సైతం గుర్తుకు లేకుండా వస్తుంది.

**ఈఎంటీల సేవలు అభినందనీయం:**
**-షేక్ నజీరుద్దీన్(ప్రోగ్రాం మేనేజర్)**

ఈఎంటీలు ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నారు. ఫోన్ వచ్చిన వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుల ప్రాణాలు కాపాడేందుకు ఓ స్నేహితునిగా, బంధువుగా తోడుంటూ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని వారి సేవలు అభినందనీయం అన్నారు.

**-ప్రజా సేవే మా లక్ష్యం**
**-బత్తిని మహేష్(108జిల్లా మేనేజర్)**

ఆపదలో ఉన్న ప్రజలకు సేవ చేయడమే 108సిబ్బంది యొక్క లక్ష్యం. ఫోన్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పేషంట్ పరిస్థితిని బట్టి ప్రథమ చికిత్స అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడుతున్నాం. గత ఏడాది ఫిబ్రవరి నుండి ఈ మార్చి వరకు 24780మంది ప్రజలకు సేవలను అందించాం.

## పొంగులేటిని విమర్శించే అర్హత లేదు

గార్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్థాయిని మరిచి చేస్తున్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండలపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జాతీయ స్త్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్‌బేగంలు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి అసమాన్య నాయకునిగా ఎదిగిన పొంగులేటిపై అర్థంలేని విమర్శలు చేయడం అవివేకమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2012నుండి ఒక్కొ మెట్టు ఎక్కుతూ రాష్ట్ర ప్రజల ప్రేమాభిమానాలు పొందుతున్న జన నాయకుడు పొంగులేటిపై ఆర్థిక పరమైన విమర్శలు చేస్తున్నవారు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని, వారి ఎదుగుదలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని తక్షణమే విమర్శలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాపనపల్లి సుందర్, షేక్ యాకుబ్‌పాషా, కోలా కుమార్‌గౌడ్, సాయన్న, వీరస్వామి, సర్వేశ్ నాయక్, రుత్విక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

బయ్యారం,ఏప్రిల్1,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని తీసుకువచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిరసిస్తూ బుధవారం జాతీయ రాష్ట్రీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం బయ్యారం మెయిన్ రోడ్డుపై మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ రాష్ట్ర నాయకులు బిల్లకంటి సూర్యం, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మధార్‌లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో కార్మికులు సాధించుకున్న చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి బుధవారం నుండి అమలుకు పూనుకోవడం దుర్మార్గం అన్నారు. ఈ లేబర్ కోడ్స్ వలన కార్మికులు తమ హక్కులను సాధించుకునే అధికారాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లచ్చయ్య, ధనుంజయ, పూర్ణ, వెంకన్న, జానీ, అప్పయ్య, రాము, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ రూరల్ సిఐగా అంజలి

మహబూబాబాద్ క్రైమ్,ఏప్రిల్1,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అంజలి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేయగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీ

-ఏవో ఎన్.తిరుపతిరెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్1,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కిసాన్ అగ్రిమాల్, బాలాజీ అగ్రిమాల్, కళ్యాణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, లక్ష్మీప్రసన్న ఫర్టిలైజర్ దుకాణాల్లో నిల్వ ఉన్న పారాక్వాటు గడ్డిమందు వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్ట్యా రెండు నెలల పాటు గడ్డిమందును అమ్మడం, నిల్వ ఉంచడం, తయారీ, సరఫరా చేయడాన్ని నిలువుదల చేసినట్లు తెలిపారు. గడ్డిమందును విక్రయించవద్దని డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా ఎవరైనా విక్రయించినా, నిల్వ చేసినా శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏవో తిరుపతిరెడ్డి తెలిపారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

## జనగణన విధులు పారదర్శకంగా కేటాయించాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు సీనియారిటి ప్రాతిపాదికన విధులు కేటాయించాలని టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన విధుల కేటాయింపులో గర్భిణీస్త్రీలు, 100శాతం వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. రాచకొండ ఉపేందర్, గణపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, దుర్గయ్య, రఫిక్, ప్రకాష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:



ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజా సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జ్యోతిబాపులే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల జయంతులు ఏప్రిల్ నెలలో రావడం భారతదేశానికి శుభసూచికమని వారి ఆశయాలను మనమందరం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, మహేందర్, రమేష్, నరేష్, కంబాలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు టెండర్ల ఆహ్వానం

-జిల్లా సంక్షేమ అధికారిణి సబిత

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:



మహబూబాబాద్‌జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన 50అంగన్వాడి కేంద్రాలకు కొనుగోలు చేయుటకు ఆసక్తిగల వారు ప్రభుత్వ వాణిజ్య పన్నులశాఖ నందు రిజిస్టర్ అయిన వ్యాపారుల నుండి టెండర్ కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి సబిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లను ఈ నెల 2 నుండి 7వరకు జిల్లా సంక్షేమ కార్యాలయంలో దాఖలు చేయాల్సిందిగా తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

తొర్రూరు ఏప్రిల్ 01 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా దేవి అన్నారు.పట్టణ కేంద్రంలోని



ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు రోజానర్సింగం దంపతుల పెళ్లి రోజు సందర్భంగా బుధవారం పాఠశాలలో 150 మంది విద్యార్థులకు చికెన్ తో బోజనాలు పెట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు రోజా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం లభిస్తుందన్నారు.మా పాఠశాలలో ప్రతి ఒక్కరూ వారి ఆనందాలను విద్యార్థులతో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమలా దేవి,రాయలు,రేణుక, షేక్ దర్గా హుస్సేన్,మమత,పల్లవి, సమ్మక, సుజాత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

తొర్రూరు ఏప్రిల్ 01 ప్రభాతవార్త

మండలంలోని వెలికట్ట గ్రామంలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన వడ్ల



కొండ సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటామని.పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బందు రవి,వడ్లకొండ మల్లేష్, రామలింగం,ఐలయ్య ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి

### అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఎస్సై సురేష్

నరసింహుల పేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షి త గమ్యాన్ని చేరుకోవాలని ఎస్సై సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని కౌసల్య దేవి పల్లి జయపురం నరసింహుల పేట గ్రామాలలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపరాదని బైకు నడిపేటప్పుడు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని ఇలాంటి నియమ నిబంధనలు పాటించాలని సూచించారు



## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు

నరసింహుల పేట ఏప్రిల్ 1 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కుటీర ప్రాంగణంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకల సందర్భంగా కుటీరంలో ప్రధాన అర్చకులు



దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ అభిషేకం హారతి తీర్థ ప్రసాదం తోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పూజల అనంతరం స్థానిక శివాలయం నుండి అయ్యప్ప స్వామి రథోత్సవాన్ని వాడవాడనా ఆటపాటలతో డిజె సాంగ్ లతో అయ్యప్ప నామ సంస్కరణలతో మండల కేంద్రంలో స్వామివారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు . ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్ సర్పంచులు యాకయ్య బాబురావు రాజేందర్ అయ్యప్ప భక్తులు మొగలగాని యాదగిరి గుండాల బిక్షం ఏరా నాగి రమేష్ ఎర్ర నరసయ్య కనకం రమేష్ శ్రీను వేణు తదితరులు పాల్గొన్నారు.

## జయపురం గ్రామానికి రావాలంటే వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

### సర్పంచ్ నెలకుర్తి రేణుక అశోక్ రెడ్డి

నర్సింహుల పేట ఏప్రిల్ 1 ప్రభాత వార్త

వాహనదారులు తమ జయపురం గ్రామానికి రావాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తేనే తమ గ్రామానికి అనుమతిస్తామని జయపురం పాలకవర్గం నిబంధన మేరకు ఇలాంటి కఠినమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని సర్పంచ్ నెలకుర్తి రేణుక ఉప సర్పంచ్ చుక్క వేణు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధన మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎస్సై సూచనల మేరకు గ్రామంలో ప్రవేశించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని నిబంధన ఏర్పాటు చేయడంతో పాటు వాహనదారులకు ప్రమాదాలను నియంత్రించడానికి దాతల సహ కారంతో హెల్మెట్ అందించడానికి కూడా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు డిమాండ్

ఇనుగుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్, మార్క్ ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాల వద్ద కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం తన 11 ఏళ్ల పాలనలో కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తూ కార్మిక వర్గాలను విచ్ఛిన్నం చేస్తోందని మండిపడ్డారు. బ్రిటిష్ కాలంలో ఎన్నో ప్రాణత్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న హక్కులను ప్రస్తుతం కేంద్రం నిర్వీర్యం చేస్తోందన్నారు. కార్మికులకు తీవ్ర నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి. 12 గంటల పని దినాన్ని రద్దు చేసి, కార్మికులకు 8 గంటల పని విధానాన్ని మాత్రమే అమలు చేయాలన్నారు. హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బూర యాకలక్షి ్మ, తమ్మడుపెల్లి సుగుణ, సోమక్క, గుజ్జునూరు దేవేంద్ర, మంగళంపల్లి వీరయ్య, ఎర్రం పార్వతమ్మ, గుర్రం బిక్షం, యాకయ్య, అల్లపు రాములు, మార్క సూరయ్య, పింగిలి ప్రభాకర్, దేశపోయిన రాజు, అల్లపు వెంకటయ్య, కొంతం కిష్టయ్య, పింగిలి శ్రీను, నూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం చివరి గింజ వరకూ మొక్కజొన్న కొనుగోలు!

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్

ఇనుగుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి రైతు పక్షపాతి అని, రైతులు పండించిన ప్రతి మొక్కజొన్న గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ స్పష్టం చేశారు. బుధవారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ రైతు అను కూల విధానాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్పటికీ కేవలం కర్షకుల శ్రేయస్సు కోసమే మొక్క జొన్నకు క్వింటాల్‌కు రూ.2,400ల కనీస మద్దతు ధరను ప్రకటిం



చిందని, దళారులను ఆశ్రయించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే మొక్కజొన్నల్లో 14 శాతం మాయిశ్చర్ (తేమ) మించకుండా చూసుకోవాలని, తూర్పారబట్టిన తర్వాతే ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకురావాలని రైతులకు సూచించారు. ప్రస్తుత సీజన్‌లో అన్నదాతలకు యూరియా కొరత, పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం ముందుస్తు చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ఇనుగుర్తి మండల పరిధిలోని ఆయా గ్రామాలు, తండాలలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తమ్మడపల్లి కుమార్, చెడుపాక సుజాత యాకయ్య, జాటోత్ హరిచంద్, బానోత్ వెంకన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మీటూ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరు అశోక్, చిన్నాల కట్టయ్య, తుమ్మ నపల్లి సతీష్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు వ్యవసాయ శాఖ అధికా రులు, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## మట్టపెల్లి మధు అంత్యక్రియల్లో పాల్గొన్న మున్నూరుకాపు సంఘం నేతలు

ఇనుగుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మంజల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు సంక్షేమ సంఘం సభ్యులు మట్టపెల్లి మధు అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన అంత్యక్రియల కార్యక్రమానికి మున్నూరుకాపు సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. మధు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంఘం పరంగా కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఇనుగుర్తి మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్ బాబు, కోశాధికారి ఆది చందు, ఇనుగుర్తి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొణతం నరేందర్, సంఘం సలహాదారులు బొల్లం చంద్రయ్య, మాజీ అధ్యక్షులు కామినేని బాలరాజు పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు మట్టపల్లి అశోక్, సుంకరి శివ, బండారి వెంకన్న, బొల్లు హరీష్, మరియు ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జయహో పోలీస్ అన్న... సాటి ఎవరు నీకు లేరన్న.....

## మీ సేవకు మా సలాం.....
## ప్రజల భద్రతి పోలీస్ ధ్యేయం............
## త్యాగమే పోలీస్ జీవితం....

*కేసముద్రం ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

సమాజంలో కీలక పాత్ర పోలీసులది . ప్రతి పనిలోనూ ప్రతి సమస్యలోనూ పోలీసులు లేనిదే ఆ సమస్యకు పరిష్కారం దొరకదు. పోలీస్ అంటేనే ఒక క్రమశిక్షణ నిబంధనతో కూడుకున్న ఒక మహోత్తరమైన సంగ్రామం... ఒక కాకి చొక్కా వెనుక ఎన్నో బాధలు కష్టాలు కన్నీళ్లు మరెన్నో సవాళ్లు ఇది ఈ పోలీసు వెనక ఉన్న ఎవరికి తెలియని బాధ.. ప్రజల భద్రత తమ ధ్యేయంగా భావిస్తూ రాత్రనకా పగలనకా అహర్నిశలు కష్టపడుతూ ప్రజల కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తమ విధి నిర్వహణలో బాధ్యతతో కూడిన ఉద్యోగాలు నిర్వర్తిస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తూ. తమ వ్యక్తిగత జీవితాన్ని తమ ఆనందాలు కోల్పోతూ ప్రజల కోసమే తమ జీవితం మొత్తం ప్రజల కోసమే అంకితం చేస్తున్నారు పోలీసులు..........................ఏది చేయాలన్న తనలో బాధ్యత ఉండాలి...... పోలీసులు తమ జీవితంలో ఒక ఒంటరితనాన్ని అనుభవిస్తూ ఉంటారు విధి నిర్వహణలో భాగంగా ప్రతి పండుగకు తన కుటుంబంతో గడప లేని పరిస్థితి నెలకొంటుంది ఈ బాధ వర్ణాతీతం........... పోలీసులకు విశ్రాంతి ఉంటుందా........ పోలీసు వ్యవస్థలో పగలు డ్యూటీ చేసి రాత్రి సెలవు ఉంటుందా అంటే అలా కూడా ఉండదు తప్పనిసరిగా ఇటు రాత్రులు అటు పగలు ఉరుకుల పరుగుల జీవితం సరదాగా ఒక రోజు తన కుటుంబంతో గడుపుదాము అంటే ఏ ఆఫీసర్ నుండి ఫోన్ వస్తుందో అనే టెన్షన్. ఒకవేళ ఆఫీసర్ నుండి ఫోన్ వస్తే నిమిషాలలో ఆ ఆఫీసర్ ఎదుట ఉండాలి అయినా కూడా తాను ప్రజల క్షేమమే తన క్షేమమని భావిస్తూ అహర్నిశలు కష్టపడుతూ ప్రజల సమస్యలు తీరుస్తాడు............. పోలీసు డ్యూటీ అంటేనే కత్తి మీద సాము లాంటిది....... విధి నిర్వహణలో అనేక సమస్యలను నేరస్తులతో ఎదురయ్యే సందర్భాలు అల్లర్లు. ఆపరేషన్లు.. వీటిలో ఎదురయ్యే ప్రమాదాలు ప్రాణాలకు ముప్పు ఎప్పుడు ఏ పరిస్థితి ఎదురవుతుందో తెలియని సందర్భాలు వీటిని అన్నింటిని దాటుకొని ప్రజల కోసం పనిచేస్తూ ఉన్నవాడు పోలీస్................ పోలీసులకు మరెన్నో కష్టాలు......... పోలీస్ వ్యవస్థలో ఎన్నో ఒడిదుడుకులు దాటుకుని శరీర దారుఢ్యంలో హైజంప్. లాంగ్ జంప్... 800 మీటర్స్ 100 మీటర్స్.. ఛాతి కొలత... హైట్.....పరీక్షలు ఉత్తీర్ణత.. మెడికల్ టెస్టు... ఇలాంటి ఇంకా ఎన్నో ఇతర పోటీలలో నెగ్గకుంటూ ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ కుటుంబానికి దూరంగా ఉంటూ తమ ట్రెనింగ్ ను పూర్తిచేసుకుని ఉద్యోగాలలో చేరిన తరువాత కూడా ప్రజల కోసమే ఉద్యోగం చేస్తున్న పోలీస్..... ఉద్యోగం చేయాలంటే బాధలు దిగమింగుకోవాలి............ పోలీసులు చూడడానికి గంభీరంగా ఉంటూ క్రమశిక్షణ. ధైర్యంతో కఠినంగా మనకు కనిపిస్తారు. కానీ వారి బాధలు మాత్రం లో లోపలనే దిగమింగుకుంటూ ఎంతటి ఒత్తిడినైనా తట్టుకుని నిద్రలేని రాత్రులు గడుపుతూ బాధ్యత కరంగా వ్యవహరిస్తూ సమాజానికి వెన్నంటే ఉంటూ ఎలాంటి కష్టం వచ్చినా ప్రజలకు సహాయం చేస్తున్నారు.................................... రాజకీయ సామాజిక ఒత్తిడిలు........ పోలీసులు న్యాయం చేయవలసిన బాధ్యత కలిగినవాడు కానీ వాస్తవ పరిస్థితులలో రాజకీయ సామాజిక ఒత్తిడిలు వారి నిర్ణయాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తాయి.. అయినా రాజకీయ ఒత్తిడి లను అధిగమిస్తూ న్యాయం కోసం మాత్రమే తమ బాధ్యతలను నిర్వర్తిస్తారు. న్యాయం కోసమే పరితపిస్తారు....... పోలీస్ ఉద్యోగం వచ్చిందా ఇక బాధ్యతే...... ఒక ఊరిలో స్నేహితులతో కలిసి మెలిసి హాయిగా జీవిస్తూ పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ పడ్డాయని తెలిసి కష్టపడి ఆ ఉద్యోగాన్ని సంపాదించి ఉద్యోగంలో చేరుతాడు. ఉద్యోగ విధుల్లో చేరిన మరుక్షణం తను స్నేహితులతో గడిపిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడమే తప్ప మళ్ళీ ఆ స్నేహితులతో గడపడం అసాధ్యమవుతుంది. ఎందుకంటే ఇక్కడ ఒక గౌరవప్రదమైన చట్టాన్ని కాపాడే బాధ్యత ఆ పోలీస్ మీద ఉంటుంది. అలాంటి మధురమైన క్షణాలను కూడా దూరం కాక తప్పదు. అతడే పోలీస్...... విధి నిర్వహణలో బాధ్యతగా ఉద్యోగం చేసిన తప్పుని తిప్పలు...... పోలీసులపై విమర్శలు చేయడం చాలా సులభం కానీ ఒక చిన్న తప్పు జరిగిన అది పెద్దదిగా మారుతుంది కానీ వారు చేసిన సేవలు ఎన్నో మంచి పనులు మాత్రం గుర్తింపుకు నోచుకోవు అతడే పోలీస్....... ఆర్మీ జవాన్.. పోలీస్ లను గౌరవించడం మన బాధ్యత మన కర్తవ్యం...... పోలీస్ అంటే మనలో ఒకడు.. మనలో ఒకడే ఆ పోలీస్... అనునిత్యం ప్రజలను కాపాడుతూ సమాజం కోసం సమాజ శ్రేయస్సు కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కుటుంబాలను వదిలి అటు దేశం కోసం ఇటు ప్రజల సంక్షేమమే పోలీసుల ధ్యేయంగా భావిస్తూ విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు పడుతూ పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసే వాడే కాదు వారు మన జీవితాలను కాపాడే రక్షకబడులని భావించాలి....తమ జీవితాన్ని ప్రాణాల్ని సైతం అలాగే లెక్కచేయకుండా విధి నిర్వహణలో ప్రాణాలు బలిస్తున్న వారి కోసం వారు చేసిన త్యాగాలను. సత్యాన్ని గుర్తించి వారిపై నమ్మకాన్ని పెంచుకొని వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారికి విలువ ఇవ్వడమే మనమిచ్చే నిజమైన గౌరవం..... సలాం పోలీస్ అన్న...........




## ఆసుపత్రిని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని హెచ్ సిని, చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో బుధవారం సందర్శించారు. తొలుత సిహెచ్సి కి వెళ్లిన అడిషనల్ కలెక్టర్ అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ తక్షణ



చికిత్స అందించాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, సబ్ సెంటర్స్ వారిగా అందరి హెల్త్ ప్రొఫైల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, స్టాక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్, పరిశీలించి మందులు నిత్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆశ్రమోన్నత పాఠశాల వసతి గృహాన్ని సందర్శించిన ఆయన పిల్లలకు ప్రభుత్వ డైట్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని, హెల్త్, ఎడ్యుకేషన్, శానిటేషన్, న్యూట్రిషన్ లపై అవగాహన కల్పించాలని, ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. చదువుతున్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఈ సందర్శనలో ఆయన వెంట సంబంధిత స్థానిక అధికారులు ఉన్నారు.

## మహనీయులను స్మరించుకుందాం

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల వర్ధంతులు, జయంతుల కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం గూడూరులో ఆయన మాట్లాడుతూ ఈనెలలో జ్యోతిరావు పూలే, ఛత్రపతి శివాజీ, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతి, వర్ధంతి రోజులు ఉన్నాయని, ఆయా రోజుల్లో వారిని స్మరించుకుంటూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న, నాయకులు గుండేటి కుమారస్వామి, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సర్పంచ్ లకు పోలీస్ సన్మానం

*గంగారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

తమ గ్రామాల్లో నూరు శాతం హెల్మెట్ ధారణ, పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేసి విజయం సాధించిన గంగారం మండలంలోని ఇద్దరు సర్పంచ్ లను పోలీసు అధికారులు అభినందిస్తూ సన్మానించారు. గంగారం మండలంలోని మడగూడ, బావురుగొండ గ్రామాలలో వాహనదారులు హెల్మెట్లు ధరించే విధంగా, సీసీ కెమెరాలు ఏర్పాటు, గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామపంచాయతీ తీర్మానం చేసి, దానిని ఆచరించి, విజయవంతంగా పూర్తి చేసినందుకు ఆయా గ్రామాల సర్పంచులు ఈసం సురేష్, మూడీగా విరభద్రులను గూడూరు సిఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇరువురు సర్పంచులు చేసిన కృషి అభినందనీయమని, గ్రామ ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు, హెల్మెట్లు ధరించడం, యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు గంజాయి రహితంగా చేయడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజల నుండి లభిస్తున్న మద్దతు హర్షణీయమని అన్నారు. ఇదే ఒరవడిని మిగతా అన్ని గ్రామాల సర్పంచులు వారి గ్రామాలలో అమలయ్యేలా ప్రజలు ఆచరించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎస్ ఐ రవికుమార్, గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## నియోజకవర్గ సాధన ఉద్యమానికి శ్రీకారం ..
## జె ఏ సి గా అన్ని పార్టీలు ..
## ప్రభుత్వానికి వినతి పత్రం

*గూడూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

ఒకప్పుడు సమితి, ఆ తర్వాత తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో ఇక్కడి అన్ని రాజకీయ పార్టీలు ఏకమయ్యాయి. జేఏసీగా ఏర్పడ్డాయి. నియోజకవర్గ సాధన కోసం ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందించుకున్నాయి. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులందరూ బుధవారం గూడూరులో సమావేశమై నియోజకవర్గ సాధన దిశగా చేపట్టాల్సిన వ్యూహం, వేయాల్సిన ఎత్తుగడలు, చేయాల్సిన పోరాటం గురించి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం తమ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తహసిల్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కోమలకు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల డీ లిమిటేషన్ బిల్లు నేపథ్యంలో జనాభా గణన అనంతరం అన్ని రాష్ట్రాలలో పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయని, ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగనుందని అన్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా గతంలో సామాజికంగా, రాజకీయంగా, భౌగోళికంగా, పరిపాలనాపరంగా ఘన చరిత్ర కలిగివున్న గూడూరుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమితి కేంద్రంగా ఆ తరువాత తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరు నుండి విస్తృత పరిధిలో అనేక గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పాలనను అందించడం జరిగిందన్నారు. కాలక్రమేణ రోడ్డు రవాణా, వ్యాపార వాణిజ్య పరంగానే కాకుండా పట్టణ స్థాయికి అభివృద్ధి చెందిన గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడడానికి అన్ని రకాల అవకాశాలు, అర్హతలు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు గూడూరు నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అంతవరకు గూడూరు నుండి న్యాఢిల్లీ వరకు ఏ స్థాయిలోనైనా ఉద్యమించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మేరెడ్డి సురేందర్, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, నునావత్ రాధ, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఎండి కాసిం, గుగులోతు సుచిత్ర, కత్తి స్వామి, నునావత్ రమేష్ నాయక్, వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మోతీలాల్ నాయక్, నూకల ఉపేందర్, నూకల సురేందర్, జలగం సంపత్ రావు, జోగా రణధీర్, ఎ బ్రహ్మచారి, బీరం శ్రీపాల్ రెడ్డి, ఐలబోయిన సమ్మక్క గోపన్న, రాసమల్ల వెంకటేశ్వర్లు, పింగిలి శ్రీనివాస్, మహిపాల్, కప్పల అనిల్, చంటి స్వామి, కంకటి ఉప్పలయ్య, సైదులు, భరత్, గుర్రపు ఏకాంబరం, వేముల యాకాంతం తదితరులు పాల్గొన్నారు.



# కాటారం పోలీసుల తీరుపై విమర్శలు

**అధికార పార్టీకి వంత పాడుతున్నారా..?**

**నిష్పక్షపాతంగా ఉండాల్సిన శాంతిభద్రతలు..**

**రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నాయని ఆరోపణలు...!?**

కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పోలీసుల పనితీరు చర్చనీయాంశంగా మారిందని కాటారం 10వ వార్డు సభ్యులు, బిఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మానేం రాజబాబు ఆరోపించారు. చట్టాన్ని రక్షి ంచాల్సిన వారే అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో మెలుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా విషయంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సామాన్య ప్రజల్లో, ప్రతిపక్షాల్లో అనుమానాలను రేకెత్తిస్తోంది. మంగళవారం రాత్రి విలాసాగర్ కేంద్రంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కొన్ని ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారన్నారు.



నిబంధనల ప్రకారం వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించినప్పటికీ, అసలు కథ అక్కడే మొదలైంది. సదరు ట్రాక్టర్లు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెందినవని తెలియగానే, ఉన్నతాధికారుల నుంచి లేదా రాజకీయ ఒత్తిళ్ల వల్ల ఎటువంటి కేసులు నమోదు చేయకుండానే వాటిని వదిలిపెట్టినట్లు సమాచారం. ఒకరికి ఒక న్యాయం.. మరొకరికి మరో న్యాయమా..? అధికార పార్టీకి చెందిన వాహనాలను చూసీచూడనట్లు వదిలేస్తున్న పోలీసులు, సామాన్యులు లేదా ఇతర పార్టీల వారికి చెందిన ట్రాక్టర్లు పట్టుబడితే మాత్రం ఏమాత్రం కనికరం లేకుండా భారీ జరిమానాలు, కేసులు నమోదు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలి కానీ, కాటారం మండలంలో మాత్రం అది కేవలం అధికార పార్టీ నాయకుల ప్రయోజనాల కోసమే పని చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసుల ఈ పక్షపాత వైఖరిని ఎవరైనా ప్రశ్నిస్తే, వారిపైనే ఎదురు కేసులు పెడతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రక్షక భటులే ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించడం వల్ల సామాన్య ప్రజలకు న్యాయంపై నమ్మకం సడలుతోందన్నారు. కాటారం మండలంలో జరుగుతున్న ఈ అక్రమ ఇసుక రవాణా, మరియు పోలీసుల ఏకపక్ష వైఖరిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నిష్పక్షపాత విచారణ జరిపి, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# తీవ్ర ఉద్రిక్తతల నడుమ తండాకు మృతదేహాల తరలింపు

**-భర్త ఇంటి ముందు శవాలు పూడ్చేందుకు యత్నం**

**-బోడమాణిక్యతండాకు తరలివచ్చిన మృతురాలి బంధువులు**

**-భారీగా మొహరించిన పోలీసులు**

**-పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు**

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

తల్లి ఇద్దరి కుమారుల మృతదేహాలు తరలింపు అడుగడుగున తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంఘటన మండలంలోని బోడమాణిక్యంతండా గ్రామంలో బుధవారం రాత్రి నెలకొంది. ఇదే తండాకు చెందిన స్రవంతి తన ఇద్దరు కుమారులతో కలిసి హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఇందుకు కారణం భర్త ప్రవీణ్ అంటూ మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. ఈ ఘటన స్థానికంగా సంచలనాన్ని రేకెత్తించింది.



**-శవాల తరలింపుకు ఆటంకం....**

కాగా హైదరాబాద్‌నే ముగ్గురి శవాలకు పోస్టుమార్టం అనంతరం బుధవారం రాత్రి అంబులెన్స్ వాహనం తండాకు చేరుకుంది. అప్పటికే విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు పదహారుచింతల్‌తండా నుంచి పెద్ద ఎత్తున బోడమాణిక్యతండాకు తరలివచ్చారు. చేతిలో కర్రలు పట్టుకొని ప్రధాన రహదారులపై మొహరించారు. నక్కలగుట్టతండా సమీపం నుండి బోడమాణిక్యతండా వెళ్లే క్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలను పర్యవేక్షించినప్పటికి ఆగ్రహానికి లోనైన బంధువులు శవాన్ని పాడెపై ఉంచుకొని ప్రవీణ్ ఇంటివద్దకు తరలించారు. ఈ క్రమంలో అడుగడుగున ఆటంకాలే ఏర్పడ్డాయి.

**-ప్రవీణ్ ఇంటి ముందే శవాల పూడ్చివేతకు యత్నం....**

అప్పటికే తరలివచ్చిన బంధువులు ప్రవీణ్ ఇంటిముందే గొయ్యిలు తవ్వడం సంచలనాన్ని రేకెత్తించింది. శవాలు అక్కడికి రాగానే బంధువులంతా కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక్కడే పూడ్చి పెడుతామని నిందితున్ని కఠినంగా శిక్షించాలని వారు నినాదాలు ఇచ్చారు. కొంత సేపు పోలీసులతో సైతం వాగ్వివాదానికి దిగారు.

**-పోలీసుల పహార... నెలకొన్న అనిశ్చితి...**

కాగా తండాలో నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంత్యక్రియలు సాఫీగా జరిపించేందుకు చేపట్టిన ప్రయత్నాలు ఫలించకుండా పోయాయి. రాత్రి పది కావస్తున్న తండాలో ఇంకా ఉద్రిక్తత పరిస్థితులే నెలకొన్నాయి. న్యాయం జరిగేంత వరకు వెళ్లేది లేదంటూ వారంతా అక్కడే ఉండిపోయారు.

## సురేష్ హాస్పిటల్ యజమాని

# కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట శైలజ

**గాయపడ్డ చిన్నారి అర్యానికి పరామర్శ..**

**ధైర్యం చెప్పిన మంథని మాజీ ఎమ్మెల్యే సతీమణి శైలజ**

కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని సురేష్ హాస్పిటల్ యజమాని వెన్నపురెడ్డి సురేష్ జ్యోతి దంపతుల కుమార్తె అర్యాని ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సతీమణి పుట్ట శైలజ బుధవారం వారి నివాసానికి చేరుకుని చిన్నారిని



పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న ఆమె, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అర్యాని త్వరగా కోలుకో ఎ ా ల ని ఆకాంక్షి స్తూ, వైద్యపరమైన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పరామర్శ కార్యక్రమంలో నాయకులు జోడు శ్రీనివాస్, పంతకాని సడవలి, రత్న సౌజన్య రెడ్డి, బోల్లం రజిని, గాలి సడవలి, జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్, గంట సమ్మయ్య, దుర్గా రావు, జాడి శ్రీశైలం, వంగల రాజేంద్రాచారీ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కళాశాల యంత్రాంగం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కళాశాలలో అన్ని విభాగాల పీజీ, యూజీ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సమన్వయకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మొత్తం 94 కార్యక్రమాలు విభిన్న రంగాల్లో ప్రజాపాలనకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. విద్యార్థులలో సామాజిక బాధ్యత పెంపొందించడం, ప్రజా సమస్యలపై అవగాహన పెంచడానికి ఉపాధ్యాయులు తోడ్పడాలని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, వివిధ విభాగాల అధిపతులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. అందరు కలిసి సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాలను సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా హంటర్ రోడ్డు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు విశ్వవిద్యాలయం పీజీ కళాశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పి.నిర్మల మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఉన్నత విద్యపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి సందర్శనలు విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్ లక్ష్యాలను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం ఇతర వసతులను పరిచయం చేశారు. కళాశాల అధ్యాపకులు వివిధ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అధ్యాపకులు అన్ని విషయాలను వివరించారని పీజీ కళాశాల ను సందర్శించడం సంతోషాన్నిచ్చిందని, ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని, భవిష్యత్తులో ఉన్నత విద్యా చదివితే ఇలాంటి కాలేజీలో చదువుతామని అని చెప్పారన్నారు. 99రోజుల ప్రజాపాలన విజయవంతం కావడానికి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, చైర్మన్‌గా ప్రజాపాలన సక్సెస్ కమిటీని ఏర్పాటు చేశామని నిర్మల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో ప్రత్యేక వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ శిబిరంలో వైద్యధికారిణి డా.సరోజ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వివిధ వ్యాదులతో బాదపడుతున్న వారికి మందులు పంపిణి చేశారు. అనంతరం వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటుకు బదులు, ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ఆసుపత్రులకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కార్తీక్, రమ్య, ప్రశాంతి, సిందూరి, అనుపమ్, దివ్యరావు, సిహెచ్‌వో భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అదిస్తూ అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ బుదవారం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహణ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. కాగా లబ్దిదారుల జంటలతో చేపట్టిన వంటల కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. సీడీపీవో మధురిమ, ఉపసర్పంచ్ మేర్గు బాబు, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ వాసంతి రాధ, అంగన్వాడీ టీచర్ రమాదేవి, కృష్ణవేణి, రజిత, వార్డు సభ్యులు స్థానికులు, బోడ మోతిలాల్, శిరీష, కొర్ర మోహన్, పొలిశెట్టి చిట్టిబాబు పాల్గొన్నారు.

## కోనాపురంలో పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కన్నుల పండుగగా నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పెద్దమ్మతల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ముదిరాజ్‌లతో మాట్లాడి వారు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలన్నారు. ఇలానే పురాతన కాలం నుండి వస్తున్న ఆచార సంప్రదాయాలు కాపాడుకుంటూ భక్తి భావాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉపసర్పంచ్ మండల నర్సింహారాములు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు, సొసైటీ అధ్యక్షుడు బోనాల యాకయ్య, కీసరి రాజు, అన్నెబోయిన సారంగంతో పాటు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జీలపల్లిలో ఘనంగా సీసీ రోడ్డు పనుల ప్రారంభం

**మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో అభివృద్ధి బాటలో జీలపల్లి**

**జీలపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కోడి పరాజు**

మహాముత్తారం , ఏప్రిల్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, మహా ముత్తారం మండలం జీలపల్లి గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ కోడిప రాజు ముఖ్య అతిథిగా హాజరై ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మం రజిత రాజు, మాజీ ఎంపీటీసీ కోడి అర్జయ్య, వార్డు సభ్యులు చిడం రమేష్, శ్రీశైలం, రజనీకాంత్, దేవమ్మ, మధుకర్, మాజీ వార్డు సభ్యులు భాస్కర్, గ్రామ పెద్దలు, యువజన నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూనూరు సురేష్ కుమార్

**ప్రధాన కార్యదర్శిగా ఆకుల రాములు**

**-హోరాహోరీగా సాగిన ఎన్నికలు**

**నూతన కార్యవర్గం ఎన్నిక**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు నిర్వహించిన ఈ పోలింగ్‌లో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అసోసియేషన్‌లో మొత్తం 79 ఓట్లు ఉండగా, రికార్డు స్థాయిలో 78 మంది న్యాయవాదులు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారులు ఫలితాలను వెల్లడించారు. అధ్యక్షునిగా కూనూరు సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడుగా గుండబోయిన రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రాములు, కోశాధికారిగా ఇందారపు శివకుమార్, లైబ్రరీ సెక్రటరీగా ఆకినపల్లి రవికుమార్, స్పోర్ట్స్ సెక్రటరీగా సైండ్ల నాగరాజు అదేవిధంగా నూతన కమిటీలో మహిళా న్యాయవాదులకు సముచిత స్థానం దక్కింది. ఉమెన్ జాయింట్ సెక్రటరీగా అక్షయ, కల్చరల్ సెక్రటరీగా ప్రియాంక, సీనియర్ ఈసీ మెంబర్‌గా కవిత, జూనియర్ ఈసీగా వసంత ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగారాయం రమేష్, వేషాల రవీందర్, రేగుల రాకేష్, భూక్య రమేష్‌లు ఈసీ మెంబర్లుగా విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తోటి న్యాయవాదులు అభినందనలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి, బార్ అసోసియేషన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సురేష్‌కుమార్ పేర్కొన్నారు.

## హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన యువ న్యాయవాది రాజేందర్

**మారుమూల ప్రాంతాల నుంచి న్యాయవాద వృత్తిలోకి రావడం అభినందనీయం**

**పొన్నం అశోక్ కుమార్ గౌడ్**

మహాముత్తారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం అశోక్ కుమార్ గౌడ్ ని బుధవారం యువ న్యాయవాది బౌతు రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మారుమూల గ్రామమైన నిమ్మగూడెంకు చెందిన రాజేందర్, హైదరాబాద్‌లోని హైకోర్టులో అశోక్ కుమార్ గౌడ్ ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల నుండి యువత న్యాయవాద వృత్తిని ఎంచుకోవడం చాలా గొప్ప పరిణామం అని కొనియాడారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి కష్టాలను ఎదుర్కొంటూ పదిమందికి న్యాయం చేయడంలో, సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువ న్యాయవాదులు వృత్తి పట్ల అంకితభావంతో ఉండాలని, నిరంతరం నేర్చుకుంటూ న్యాయవాద వృత్తిలో ఎలా రాణించాలో పలు కీలక సూచనలు చేశారు. తన గ్రామీణ నేపథ్యాన్ని గుర్తించి, తనను ప్రోత్సహించినందుకు బౌతు రాజేందర్ అశోక్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ల మార్గదర్శకత్వంలో వృత్తిలో రాణిస్తూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షి ంచారు.

## గ్రామసభల విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

**కాటారం ఎంపీడీవో అడ్డూరి**

**బాబునేటి నుంచి గ్రామసభలు**

**ఏర్పాట్లను సమీక్షించిన మండల అధికారులు**

కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ గఆదేశాల మేరకు, మండల పరిధిలో నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల నిర్వహణపై బుధవారం కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కీలక సమీక్షా సమావేశం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడ్డూరి బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న గ్రామసభల ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామసభల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తీర్మానాలు చేయాలని, వాటికి ప్రాధాన్యత క్రమంలో నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. డాక్యుమెంటేషన్ మరియు రిపోర్టింగ్ అంశాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల గుర్తింపు, గ్రామాల ప్రగతి ప్రణాళికల రూపకల్పనలో ఈ సభలు కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి, వివిధ గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల, మండలానికి చెందిన 93 మంది లబ్దిదారులకు మొత్తం రూ. 26 లక్షల 38వేల విలువైన 93 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సమర్థవంతంగా అమలు చేశారని తెలిపారు. ప్రతి కుటుంబం సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయన్నారు. ఆ పది సంవత్సరాల వైభవాన్ని గుర్తుచేసుకుంటూ, అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో దివ్యపడిపూజ మహోత్సవం

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



పట్టంలోని శ్రీ ధర్మశాస్త్రి అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో బుధవారం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆదేశాల మేరకు ఉత్తరాషాఢ నక్షత్రంలో అయ్యప్ప స్వామికి దివ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. పూర్తి బాధ్యులుగా వంగేటి గోవర్ధన్ పద్మావతి కుటుంబ సభ్యులతో పాల్గొనగా దివ్య పడిపూజ మహోత్సవం స్వీహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దోడ్డ రవీందర్ లు దివ్య పడిపూజ మహోత్సవ ఏర్పాట్లతో పూజ నిర్వాహకులు ప్రధాన అర్చకులు దేవిష్ మిశ్రా బృందం స్వామి వారి పంచలోహ విగ్రహం పల్లకి సేవలతో అలంకార ప్రియుడిగా అభిషేకాలు నిర్వహించగా 18 కలుశాల పూజలో మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు నిత్యదాతలు శ్రీరాం ఈశ్వరయ్య, బండారుపల్లి చెంచారావు, మద్దెనపల్లి సత్యనారాయణ, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మనోహర్, మల్యాల ప్రవీణ్, రాజు, ఆకుల ప్రభాకర్, గిరగాని దుర్గేష్ గౌడ్, ఆలయ కమిటీ బృందంమేనేజర్ దేశిరాము, గురుస్వాములు భజన మండలి, కళ్యాణ్, రాముడు, బృందం పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం

నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను నివారించేందుకు హెచ్ పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్). వ్యాక్సిన్ ఎంతగానో దోహదపడుతుందని వైద్యాధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ అఖిల్‌లు అన్నారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పివి టీకా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామ్ పెల్లి నిరోషా, శ్రావణ్‌లు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎంతో మంది బాలికలు ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. టీకా బాలికలకు క్యాన్సర్ నుండి రక్షణగా ఉంటుందన్నారు. క్యాన్సర్కు అనుబంధంగా ఉండే వ్యాధులను సైతం అరికడుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో వేలాది రూపాయలు ఖర్చు చేసే కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ స్రవంతి, ఉప సర్పంచ్ మాదాసు వెంకన్న, స్టాఫ్ నర్స్ దివ్య, సిబ్బంది వార్డు సభ్యుడు చీకటి వెంకన్న, నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

## జనగణన విధులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించాలి

గార్ల, ఏప్రిల్1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు సీనియారిటి ప్రాతిపాదికన విధులు కేటాయించాలని టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన విధుల కేటాయింపులో గర్భిణిస్త్రీలు, 100శాతం వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు యాదగిరి, బాలాజి, వెంకట్‌రెడ్డి, సంతు, రామనాథం, వెంకటస్వామి, ప్రవీణ్, సామా, రాజశేఖర్, కన్నయ్య, కార్యకర్తలు కిరణ్, అనిల్, నాగరాజు, యాకయ్య పాల్గొన్నారు.

## దోపిడి లేని సమాజ నిర్మాణమే మంగపతిరావు లక్ష్యం

గార్ల, ఏప్రిల్1, ప్రభాతవార్త:



దోపిడి, పీడన లేని సమసమాజం కోసం ఆహర్నిశలు పోరాడిన నిస్వార్ధ నాయకులు ఐతపు మంగపతిరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంగపతిరావు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ మంగపతిరావు సేవలను కొనియాడారు. వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, వీరస్వామి, నాగమణి, గోవింద్, ఈశ్వర లింగం, ఎల్లయ్య, రమ, ఉపేందర్ రెడ్డి, సత్యం, కొండయ్య, అప్పిరెడ్డి, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్, బాలాజీ, వీరభద్రం, ఇస్తారి, నాగేశ్వరరావు, పద్మ, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మిసమేత లక్ష్మినారాయణ స్వామి కళ్యాణం

గార్ల, ఏప్రిల్1, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన, కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా కొలిచే లక్ష్మిసమేత శ్రీ లక్ష్మినారాయణ స్వామి కళ్యాణం బుధవారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నారాయణ స్వామి ఆలయంలో ప్రతి ఏటా చైత్రశుద్ధ పౌర్ణమిన లక్ష్మిసమేత లక్ష్మినారాయణ కళ్యాణం వైభవంగా జరిపించడం ఆనవాయితీగా వస్తుందని అర్చకులు కాండూరి లక్ష్మినారాయణచార్యు తెలిపారు. శ్రీలక్ష్మిసమేత లక్ష్మినారాయణ స్వామి, భూనీలాదేవి అమ్మవార్లకు అభిషేకాలు జరిపించి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గంధం సమర్పించి వేద మంత్రోత్సరణలు, సన్నాయి మేళతాళాల నడుమ భక్తుల జయజయ ధ్వనుల నడుమ పూలమాలతో వైభవంగా అలంకరించి కళ్యాణ మండపంలోకి వేంచేయించారు. కళ్యాణ మహోత్సవానికి వంశపారంపర్యంగా శ్రీనివాస్‌యాదవ్‌ప్రమీల, ఓబుల్‌రాజు అన్నపూర్ణ, హరిప్రసాద్ పద్మ, మురళీకృష్ణ నేతారాణి, లింగయ్య యశోద దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా వేద పండితుల మంత్రోత్సరణల నడుమ కళ్యాణ తంతును ఘనంగా నిర్వమించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సదస్సులు గ్రామ సమస్య పరిష్కార మార్గాలు

చిన్నగూడూరు, ఏప్రిల్1, ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రజాపాలనలో భాగంగా 99రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం నుండి ప్రతి గ్రామంలో గ్రామసదస్సులు నిర్వహించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని సమస్యలను తెలుసుకొని పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలకేంద్రంలో వాటర్ పంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సంపత్‌కుమార్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు రమేష్, కమలాకర్, చందు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, మూల మురళీధర్‌రెడ్డి, బిక్కునాయక్, ఉప సర్పంచ్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి నివారణపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా వైద్యశాఖ అధికారి రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్1, ప్రభాతవార్త:



హెచ్‌ఐవి నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి పరీక్షలు, ఏఆర్‌టి సెంటర్ల సేవలు, గర్భిణీ స్త్రీలకు హెచ్‌ఐవి స్క్రీనింగ్, హెచ్‌ఐవి వ్యాప్తిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ప్రతి ఒక్కరు సురక్షితమైన జీవన విధానాలను పాటించాల్సిన అవసరం ఉందని, గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలన్నారు. యువతలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్, జ్యోతి, కె.ప్రసాద్, కె.వి రాజు, నీలామా శ్వేత, అశోక్, సారంగం, శ్రీనివాస్, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖధ్వార క్యాన్సర్ నివారణ టీకా ప్రారంభం

మరిపెడ, ఏప్రిల్1, ప్రభాతవార్త:



మరిపెడ పిహెచ్‌సిలో గర్భాశయ ముఖధ్వార క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ భవిష్యత్తులో మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అందులో భాగంగా గార్డాసిల్-4 టీకాను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ టీకా పుర్తిగా సురక్షితమైందని ముఖ్యంగా 14 నుండి 15సంవత్సరాలలోపు ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. టీకా పొందిన బాలికల వివరాలను కేంద్ర ప్రభుత్వ యూ విన్ డిజిటల్ పోర్టల్‌లో నమోదు చేసి వారికి డిజిటల్ ధృవపత్రాలు అందజేస్తున్నారు. టీకా అనంతరం ఏవైనా స్వల్ప అవస్థలు కలిగిన సందర్భాల్లో వెంటనే చికిత్స అందించేందుకు పిహెచ్‌సీలో ప్రత్యేక అనర్ధప్రభావాల నిర్వహణ ఏర్పాట్లు చేశామన్నారు. మరిపెడ పిహెచ్‌సీలో అన్ని పనిదినాల్లో టీకా సేవలు అందుబాటులో ఉంటాయని, తల్లిదండ్రులు తమపరిధిలోని ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి పిల్లలకు టీకా వేయించాలని డాక్టర్ రవి సూచించారు. ఈ కార్యక్రమంలో పూజిత, ప్రజా ఆరోగ్య నర్సింగ్ అధికారి మంగమ్మ, పర్యవేక్షకురాలు లక్ష్మికుమారి, సిబ్బంది నర్సులు పద్మ, రత్నకుమారి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓబులాపూర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో నూతనంగా చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులకు బుధవారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు, అంతేకాకుండా గ్రామములో మహిళా సంఘపాన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## నిబంధనలు పాటించని ఏకశిలా ఎలైట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

*జనగామ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ఏకశిలా ఎలైట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల సురేష్, జనగామ పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్ డీఐఈఓకు బుధవారం



ఫిర్యాదు చేశారు. జనగామలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఏకశిలా జూనియర్ ఎలైట్ కళాశాల యజమాన్యం కనీసం గ్రౌండ్ కానీ, ప్రభుత్వ పూర్తిస్థాయి అనుమతులు కానీ, ఫైర్ సేఫ్టీ లేకుండా ప్రభుత్వం నుండి పూర్తి స్థాయి అనుమతులు రాకముందునుంచే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వారివద్ద అడ్మిషన్ చేయించుకొని వారివద్ద వేలరూపాయలను వసూలు చేస్తున్నారు. కావున ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఐఈవోకు ఫిర్యాదు చేయడం జరిగిందని టీజీవీపీ నాయకులు తెలియచేశారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### - ఐదుకిలోల గంజాయి స్వాధీనం

*జనగామ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను జనగామ పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం



నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... జనగామ బస్‌స్టాండ్ వద్ద విధుల్లో ఉన్న ఎస్ఐ రతీష్, కానిస్టేబుళ్లు రాజ్‌కుమార్, రమేష్, సాగర్‌లు అనుమానాస్పదంగా తిరుగుతున్న భగవాలే రాజ్‌కుమార్, కోట నిఖిల్ ఇద్దరిని తనిఖీ చేయగా, వారి వద్ద సుమారు 5కిలోల గంజాయి లభించింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఇరువురు నిందితులు రాజ్‌కుమార్, నిఖిల్‌లను అదుపులోకి తీసుకుని వారినుంచి ఐదుకిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వార్డుమెంబర్‌లను పరామర్శించిన సర్పంచ్, పాలకవర్గం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో ఇటీవల కుందారపు అనసూయ అనారోగ్యంతో మరణించారు. ఈసందర్భంగా సర్పంచ్ స్వర్ణలత శివకుమార్‌గౌడ్, పాలకవర్గం వారి ఇంటికి వెళ్లి అనసూయ కుటుంబ సభ్యులు కుందారపు సునీత గోపాల్‌ను పరామర్శించి దశదినకర్మకుగాను క్వింటాల్ బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తోపాటు పాలకవర్గం కమలాకర్, సందీప్, నరేష్, ప్రదీప్, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, రేణుక, ప్రశాంత్, కమల పరామర్శించిన వారిలో ఉన్నారు.



## ప్రజాపాలన-ప్రగతి కార్యక్రమాలు పక్కాగా అమలుచేయాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6నుంచి 11వరకు జిల్లా వైద్యశాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో నిర్వహించే కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6న ఆహార భద్రత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ మేరకు ఈట్, రైట్, వాక్ కార్యక్రమంలో స్థానిక చౌరస్తా నుంచి నెహ్రూ పార్కు వరకు ఆశాలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీసీహెచ్ఎస్ శర్మ, డీడబ్ల్యూఓ కోదండరాములు, ఆహార భద్రత అధికారి వినీల్ కుమార్, ప్రోగ్రామింగ్ అధికారులు, వైద్యులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదుపురస్కారం అందిస్తాం

### - రేణుక కుటుంబ సభ్యుల హామీ

*దేవరుప్పుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

సుమారు 50ఏళ్ల క్రితం దేవరుప్పుల మండలంలోని కడవెండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, రచయితగా ఎదిగి, 2025లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన గుముడవెల్లి రేణుక పేరిట నగదు పురస్కారాలు అందజేస్తామని కుటుంబ సభ్యులు హామీఇచ్చారు. కడవెండి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకు సాధించే బాలబాలికలకు విడివిడిగా నలుగురికి ఈ బహుమతులు అందిస్తామని వారు వెల్లడించారు. ప్రథమ ర్యాంకు సాధించిన వారికి రూ.10వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన వారికి రూ.7500 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం కడవెండి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రేణుక కుటుంబ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎన్. రాజును కలిసి తమ ప్రతిపాదనను ముందుంచారు. దీన్ని స్వాగతించిన హెడ్మాస్టర్ రాజు మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల విద్యార్థుల్లో చదువులో ముందు నిలవాలనే పట్టుదల, ఆసక్తి మరింత పెరుగుతుందన్నారు.

అనంతరం ఉపాధ్యాయులు స్కూలు విద్యార్థులను సమావేశపర్చగా, వారిని ఉద్దేశిస్తూ రేణుక తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయులు గుముడవెల్లి సోమయ్య, రేణుక సోదరుడు జీవీకే ప్రసాద్ ప్రసంగించారు. అన్యాయాలకు, వివక్షకు తావులేని ప్రపంచాన్ని కోరుకున్న రేణుక పేరిట నగదు బహుమతిని ప్రకటించడం ద్వారా విద్యార్థుల్లో చదువులతో పాటు సమాజం పట్ల మెరుగైన భావాలు ఏర్పడేందుకు దారి తీయాలని ఆశిస్తున్నామని సోమయ్య అన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే మెరుగైన శిక్షణ, శాస్త్రీయమైన అవగాహన ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సాధిస్తున్న విజయాలే దీనికి నిదర్శనమని ఆయనన్నారు. కాబట్టి విద్యార్థినీ విద్యార్థులంతా రేణుక నగదు పురస్కారాన్ని గెలుచుకునేందుకు పోటీ పడి చదవాలని కోరారు. నగదు పురస్కారాన్ని ప్రతియేటా అక్టోబర్ 14న రేణుక జయంతి రోజున ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేస్తామని కుటుంబ సభ్యులు ప్రకటించారు. కార్యక్రమంలో రేణుక తల్లి జయమ్మ, పెదనాన్న లక్ష్మీనరసయ్య, పెద్దమ్మ చంద్రమ్మ, మేనత్త మరుద్వతి, సోదరుడు రాజశేఖర్‌తో పాటు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథపల్లి అంగడి ఆదాయం రూ.50.51లక్షలు

*రఘునాథపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి అంగడి నిర్వహణ కోసం 2026-27 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్లో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలంపాటలో నల్గొండ జిల్లా



నార్కట్పల్లికి చెందిన తెల్సూరి నర్సింహ్మా రూ.50.51 లక్షలతో అంగడిని దక్కించుకున్నాడు. 2025-26 సంవత్సరానికి గాను రూ.52.93లక్షలు రాగా, గత సంవత్సరం కంటే అంగడి ఆదాయం ఈ సారి రూ.2.42లక్షలు తగ్గింది. తెలంగాణలోనే పేరుగాంచిన గొర్రెలు, మేకలు విక్రయించే అంగడిని మండలకేంద్రంలో ప్రతీ గురువారం నిర్వహిస్తారు. బహిరంగ వేలంపాటలో 36 మంది పాల్గొనగా, రెండవ స్థానంలో నర్సంపేటకు చెందిన అపరాదపు రవిందర్ రూ.50.50లక్షల వరకు పాట పాడగా, తెల్సూరి నర్సింహ్మా రూ.50.51 లక్షలకు పాటపాడి అంగడిని దక్కించుకున్నారు. అంగడి నిర్వహణకు 1 ఏప్రిల్ 2026 నుండి 31 మార్చి 2027 వరకు కాల పరిమితి ఉంటుంది. వేలం పాట కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం ఉమారాణి, ఉప సర్పంచ్ ద్యావర యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ గౌడ్, కారోబార్ హజ్మత్, కర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని బుధవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో



ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లా కిందికి తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి లేబర్ కోర్లను అమల్లోకి తీసుకురావడానికి నిరసిస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపులు భాగంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. లేబర్ కోడ్లను వెంటనే నిలిపివేయాలని, కేరళ, తమిళనాడు శాసనసభలు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటిని ఈ రాష్ట్రంలో అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని, లేబర్ కోడ్ రద్దయ్యేవరకు కార్మికులంతా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అన్నబోయిన రాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బైరగోని అంజమ్, హమాలి యూనియన్ మండల కార్యదర్శి పెంటయ్య జ్యోతి, రేణుక, సంతోష, శ్యామాల, రజిని విజయలక్ష్మీ, నర్సింహులు, బలరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోవింద మాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందా మాంబ కళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమం చేపట్టగా గ్రామంలో భక్తజంటలు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. సకుటుంబ సమేతంగా కళ్యాణ మహోత్సవంకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకుపాత్రులయ్యారు. స్వామివారి కల్యాణానికి హాజరైన గ్రామస్తులు అందరికీ విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ కార్య నిర్వాహకులు, సాంబయ్య, భాస్కర్, జనార్ధన్, ఉప్పలయ్య, రమేష్, బిక్షపతి, ధర్మాజీ రాజు, సిద్దులు, గంధాల రాములు, నంగునూరు ప్రశాంత్, వలబోజు ప్రకాష్, శ్రీకాంత్, రవి తేజ, మేడోజ్ వెంకటేష్ మల్లేష్, రవీంద్ర చారి, శ్రీనివాస్, వీరాచారి, సత్యనారాయణ, లక్ష్మయ్య, కళ్యాణమహోత్స వానికి గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. భక్తులందరూ తీర్థ ప్రసాద వినియోగం, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

